# సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
బుధవారం 8 మే 2024 పేజీలు 11


## జిల్లాలో పోలింగ్‌కు
# సర్వం సిద్ధం

● జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ ● అన్ని పోలింగ్ బూత్‌లలో వెబ్ కాస్టింగ్




హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): జిల్లాలో మే 13 న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికల పోలింగ్ నిర్వహణకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉందని జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం పోలింగ్ నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్, సిపి శ్రీనివాస్ రెడ్డితో పాటు

మిగతా 2లో

## ఔర్ ఏక్ ధక్కా..
# బీఆర్ఎస్ గ్రాండ్ విక్టరీ పక్కా!!

● కంటోన్మెంట్‌లో కాంగ్రెస్‌కు ఓటమి తప్పదు ● రేవంత్ రెడ్డి అబద్ధాలు వల్లించారు ● నివేదిత గ్రాండ్ విక్టరీ ఖాయమన్న బీఆర్ఎస్ నేతలు ● కాంగ్రెస్, బీజేపీకి నేతల స్ట్రాంగ్ కౌంటర్




సికింద్రాబాద్, మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి స్థానంలో ఉండి రేవంత్ రెడ్డి అబద్ధాలే చెబుతున్నారని కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఇంఛార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి మండిపడ్డారు. మల్కాజ్ గిరి ఎంపీగా స్థానిక ప్రజలకు ఆయన చేసిందేమీ లేదని ధ్వజమెత్తారు. హామీలు అమలు చేశామని అబద్ధాలు చెబుతుంటే.. ఆయన ప్రసంగానికి ప్రజల నుంచి స్పందన కరువైందని చురకలంటించారు. పార్టీలు మారి వచ్చిన వ్యక్తికి కాంగ్రెస్ టికెట్ ఇస్తే 30 ఏళ్లుగా ప్రజాసేవలో ఉన్న సాయన్న కుమార్తెకు బీఆర్ఎస్ టికెట్ ఇవ్వడం తప్పా అని ప్రశ్నించారు. ఎన్ని కుట్రలు చేసినా కంటోన్మెంట్ ఎమ్మెల్యే స్థానంలో నివేదిత గెలువు ఖాయమని స్పష్టం చేశారు. మల్కాజ్ గిరిలోనూ గులాబీజెండా ఎగరేసి తీరుతామని రావుల శ్రీధర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ కు గులాబీ నేతలు స్ట్రాంగ్ కౌంటరిచ్చారు. కాంగ్రెస్ నేతల ఆరోపణలను తిప్పికొట్టారు. కంటోన్మెంట్ లో కాంగ్రెస్‌కు ఓటమి భయం పట్టుకుందని..

మిగతా 2లో

## పట్నం సునీత మహేందర్ రెడ్డికి ఓటు వేస్తే..
# నాకు వేసినట్టే

## ఉప్పల్ కార్నర్ మీటింగ్‌లో సీఎం రేవంత్ రెడ్డి

కాప్రా,మేజర్ న్యూస్..మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డికి ఓటు వేస్తే.. నాకు వేసినట్టేనని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ అభివృాఎద్ధి చేసే పార్టీగా కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని సూచించారు. సునీత మహేందర్ రెడ్డిని గెలిపిస్తే మిగతా అభివృాఎద్ధి, సంక్షేమం ఈ నియోజకవర్గంలో పని చేసిన ఎంపీగా తాను చూసుకుం టానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ,మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మైనంపల్లి హనుమ ంత్ రావు ,ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, ఉప్పల్ నియోజ కవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్లు మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి, బొంతు శ్రీదేవి ,స్వర్ణ రాజ్, మరియు ఉప్పల్ నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.



# జిల్లాలో పోలింగ్‌కు సర్వం సిద్ధం

**మొదటి పేజీ తరువాయి :** హైదరాబాద్ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు అనుదీప్ దురిశెట్టి, హేమంత్ కేశవ్ పాటిల్ కలిసి మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ... హైదరాబాద్ జిల్లాలో హైదరాబాద్ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాలకు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆయా ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. హైదరాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గానికి 30 మంది అభ్యర్థులు, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి 45 మంది అభ్యర్థులు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గానికి 15 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని తెలిపారు.జిల్లాలో మొత్తం ఓటర్లు 45,91,201 మంది న్నారని, అందులో 23,38,857 మంది పురుషులు, 22,52,008 మంది మహిళలు, 336 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారని వివరించారు. ఎన్నికల నిర్వహణకు జిల్లాలో 3986 పోలింగ్ బూత్ లను ఏర్పాటు చేశామని తెలిపారు. అన్ని పోలింగ్ బూత్ లలో వెబ్ కాస్టింగ్ చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన మ్యాన్ పవర్, మిషనరీ సిద్ధంగా ఉందనితెలిపారు. 1250 మంది కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులను మైక్రో అబ్జర్వర్లు గా నియమించి శిక్షణను ఇచ్చామని తెలిపారు. వీరు ఎన్నికల అబ్జర్వర్ లకు సమాచారం పంపిస్తారని తెలిపారు ప్రతి పోలింగ్ బూత్ లో మహిళా పోలింగ్ అధికారిని కేటాయించామని తెలిపారు.మే,13 న పోలింగ్ రోజు నకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా పోలింగ్ కేంద్రాలను ఓటర్లకు పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని రకాల ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పోలింగ్ శాతం పెరిగేలా పెద్ద ఎత్తున స్వీప్ కార్యక్రమాలు నిర్వహి స్తున్నామని పేర్కొన్నారు.జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ కొరకు 16,776 మంది దరఖాస్తు చేసారని, ఇప్పటివరకు 9,266 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని పేర్కొన్నారు. ఈనెల 8 వరకు ఎవరైనా చివరి తేదీనాటికి పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోలేని వారి కోసం, మే 9, 10వ తేదీలలో కూడా ఫెసిలిటేషన్ సెంటర్లు తెరిచే ఉంచుతారని, ఇట్టి అవకాశాన్ని వారు వినియోగించుకోవాలని సూచించారు.ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పులను , ఓటర్ గైడ్ ఇన్ఫర్మేషన్ బుక్ లెట్ ను పంపిణీ చేయడంతో పాటు ఇంటింటికి స్టిక్కర్ వేస్తున్నామని తెలిపారు. పోలింగ్ రోజు తమ పోలింగ్ బూత్ లో క్యూ లైన్ గురించి తెలుసుకునేందుకు క్యూ మేనేజ్మెంట్ యాప్ ద్వారా వెసులుబాటు కల్పిస్తున్నామని వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు రూ.38,55,72,637/- రూపాయల విలువ గల నగదు, ఇతర విలువైన వస్తువులు, అక్రమ మద్యంను పట్టుకునిసీజ్ చేసామని తెలిపారు. అందులో ఇప్పటివరకు డీజీసీ ద్వారా 4,12,03,655/- నగదు, ఇతర వస్తువులు విడుదల చేసినట్లు తెలిపారు. రూ 1,52,64,160/- నగదు, ఇతర వస్తువులకు ఆదాయపన్ను,కమర్షియల్ టాక్స్ శాఖలకు తదుపరి చర్యలకు పంపినట్లు పేర్కొన్నారు.పోలింగ్ సిబ్బందికి మే 12,13 వ తేదీలలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు.ప్రతి లొకేషన్ లో మెడికల్ సిబ్బంది, మెడికల్ కిట్ తో అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేస్తున్నామని డిఇఓ వివరించారు. పోలింగ్ సిబ్బంది కి ఎండ తీవ్రత కు ఏదైనా ఇబ్బందులు తలెత్తిన పక్షంలో కూడా హెడ్ ఆఫీస్ లో హెల్ప్ లైన్ ఏర్పాటు చేసి ఇక్కడి నుండే వారు సంఘటన స్థలానికి వెళ్లి చికిత్స చేస్తారని తెలిపారు. క్యూ లైన్ యాప్ ద్వారా పోలింగ్ కేంద్రం వద్ద రద్దీ వివరాలను తెలుసుకోవచ్చును, క్యూ యాప్ లో పోలింగ్ కేంద్రం యొక్క వివరాలు ఉంటాయి దాని ప్రకారం లోకేషన్ తెలుసుకోవచ్చును.హైదరాబాద్ సిపి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... పోలింగ్ సజావుగా ప్రశాంతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. డి ఆర్ సి, స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ సెంటర్ ల వద్ద మూడంచెల భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని, మే,11 సాయంత్రం 5:00 గంటల నుండి ప్రచార కార్యక్రమాలు నిషేధమని తెలిపారు. ఎన్నికలు ముగిసే వరకు జిల్లాలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని, ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేలా పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.అనంతరం పోలింగ్ డేట్ తెలిపే ఓటరు స్టిక్కర్, ఐ ఓట్ ఫర్ షూర్ పోస్టర్ లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో, జిల్లా ఎన్నికల అదనపు కమిషనర్ అలివేలు మంగతాయారు, హోం ఓటింగ్ నోడల్ అధికారి డిప్యూటీ కలెక్టర్ అర్చన తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే సుస్థిర పాలన : కోలన్ హనుమంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీతోనే సుస్థిర పాలన సాధ్యమని, కేంద్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానుందని కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ప్రగతి నగర్ మున్నూరు కావు సంఘం సభ్యులు దాదాపు వంద మందికి పైగా కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా గౌరవ అతిథులు, ప్రజాప్రతినిధులు సంతోషం వ్యక్తం చేస్తూ వారికి కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, ఎన్ఎంసి కాంగ్రెస్ అధ్యక్షుడు కోలన్ రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్లు చిట్ల దివాకర్, ఇంద్రజిత్ రెడ్డి, సురేష్ రెడ్డి, ఆవుల పావని జగన్ యాదవ్, రాజేశ్వరీ వెంగయ్య చౌదరీ, కోలన్ వీరేందర్ రెడ్డి, గంగెయ్యేల శ్రీనివాస్ యాదవ్, ఆవుల ప్రసన్న జగదీష్ యాదవ్, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు తలారి వీరేష్ ముదిరాజ్, వాణి స్టీఫెన్ పాల్, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, వెంగయ్య చౌదరీ, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, ఆవుల జగదీష్ యాదవ్, నాగరాజ్ యాదవ్, తులసి అశోక్, తలారి సాయి ముదిరాజ్, రాములు నాయక్, కుమార్ భూపతి, మహేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సురేంద్ర కుమార్ యాదవ్, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, ప్రగతి నగర్ మున్నూరు కావు సంఘం ప్రెసిడెంట్ ప్రసాద్, సభ్యులు శ్రీనివాసరావు, రామలింగరాజు, వెంకట్రావు, మూర్తి, భాస్కర్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని విప్లవ పథం వైపు నడిపిన యోధుడు అల్లూరి సీతారామరాజు : డిప్యూటీ మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : భారత స్వాతంత్ర ఉద్యమాన్ని విప్లవ పథం వైపు నడిపిన యోధుడు, బ్రిటిషర్ల గుండెల్లోకి దూసుకుపోయిన విప్లవ బాణం అల్లూరి సీతారామరాజు అని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతి నగర్ చౌరస్తాలో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ లు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్లూరి సీతారామ రాజు భారత స్వాతంత్ర సంగ్రామంలో అల్లూరి సీతారామరాజు ఒక మహోజ్వల శక్తి అని, ఆయన జరిపిన సాయుధ పోరాటం స్వతంత్ర పోరాటంలో ఒక ప్రత్యేక అధ్యాయమని అన్నారు. అగ్గి పిడుగు మన్నెం విప్లవ వీరుడు, తెలుగు జాతి పౌరుషాన్ని ప్రపంచానికి చాటిన వీర కిశోరం మన అల్లూరి సీతారామ రాజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బాలాజీ నాయక్, సీనియర్ నాయకులు రవికాంత్, నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళ నాయకులు, అల్లూరి సీతారామ రాజు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఔర్ ఏక్ ధక్కా..
# బీఆర్ఎస్ గ్రాండ్ విక్టరీ పక్కా!!

**మొదటి పేజీ తరువాయి :** అందుకే సీఎం రేవంత్ రెడ్డి రెండోసారి ప్రచారానికి వచ్చారని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి విమర్శించారు. కంటోన్మెంట్ లోని ప్రతి ఇంటికీ దివంగత ఎమ్మెల్యే సాయన్న ఏదో ఒక రూపంలో సహాయం అందించారని తెలిపారు. కంటోన్మెంట్ విలీనం కోసం 1997లోనే సాయన్నే ప్రతిపాదన పెట్టారని గుర్తుచేశారు. కంటోన్మెంట్ తో పాటు మల్కాజ్ గిరి ఎంపీ స్థానంలో గులాబీజెండా విజయం ఖాయమని మర్రి రాజశేఖర్ రెడ్డి వెల్లడించారు. ప్రచారంలో అన్నివర్గాల ప్రజల నుంచి అద్భుత స్పందన లభిస్తోందని కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత సాయన్న తెలిపారు. తన గెలువు కోసం అహరహం శ్రమిస్తున్న నాయకులందరికీ ధన్యవాదాలు తెలిపారు. గులాబీశ్రేణులు, కంటోన్మెంట్ ప్రజల ఆశీర్వాదంతో విజయఢంకా మోగిస్తానని నివేదిత ఆశాభావం వ్యక్తం చేశారు

# 'సత్య'వీణానాదాలు...మధురం...!



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : సత్యవీణ కవయిత్రి.నగరంలో కవిసమ్మేళ నాల్లో తన కవిత్వంతో సందడి చేస్తారు. వీణానాదాలు -తాజా కవిత్వంలో సున్నితమైన భావనలు ,స్పందనలు ఉన్నాయి.పాజిటివ్ థింకింగ్ ఈ కవిత్వం నిండా పరచుకుం దఖ.సత్యవీణ మొండ్రేటి కవిత్వం- 'వీణానా దాలు'.100వచన కవితలు ఉన్నాయి ఈ పుస్తక ంలో.పలు కవితల పాదాలు ఇలా...గ్రీష్మం ప్రకృతి పరవశాల సంకేతం(పేజీ28) అంటుంది కవయిత్రి.దేశం కోసం త్యాగం చేసిన వీరులకు మా అక్షర నివాళి.జయము జయము సైనికా..జయహో భారతమాత అంటూ దేశభక్తిని చాటారు(పే.38) .ఘర్షణల పయనమే జీవితం-అని తాత్వికత చూపారు(పే71).పెళ్ళంటే కడదాకా కలిసుండే బాసట.భావితరాలకు ఆదర్శపు బాట అంటారు పెళ్ళి బంధంపై స్పందిస్తూ (పే81).పండుటాకుల తల్లిదండ్రులను ఆప్యాయతతో ఆదరించాలి.సమాజ ప్రగతికి దోహదపడాలి(పే111). ఏ తరమైనా తరగని ప్రేమతరంగానికి చిహ్నం మన నాయుడు బావ((126) అనడం బావుంది.

# గడప గడపకు బిఆర్ఎస్ ముమ్మర ప్రచారం





నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రతి గడప గడపకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు వెళ్లి, కేసీఆర్ ప్రభుత్వంలో చేసిన సంక్షేమాభివృాఎద్ధిని వివరించి, కారు గుర్తుకే వారి అమూల్యమైన ఓటు వెయ్యాలని ముమ్మర ప్రచారం చేస్తూ అభ్యర్థించారు. మంగళవారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ 8వ డివిజన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, 8వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మేకల మధుసూదన్ లు ఇంటి ఇంటికి ప్రచారం నిర్వహించారు. ఈశ్వర్ విల్లాస్ లో ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్కాజ్గిరి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అఖండ మెజార్టీతో విజయం సాధిస్తారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ పట్ల మన నాయకుడు తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై ప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను, 420 హామీలతో ప్రజలను వంచించిన విషయాలను వారికి అర్థమయ్యేలా వివరిస్తూ కారు గుర్తుకే ఓటు వేసి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివ యువకులు ప్రవీణ్, చరణ్, ఉమా శంకర్, సందీప్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో విద్వేష జ్వాలలను రగిలిస్తున్న బీజేపీ

**- సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపీ సయ్యిద్ అజీజ్ పాషా**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :సమాజంలోని మెజారిటీ మరియు మైనారిటీ వర్గాల మధ్య విభేదాలు సృష్టించి బీజేపీ విద్వేష జ్వాలలను రగిలిస్తుందని, ఇది దేశానికి అత్యంత ప్రమాదకరం అని సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపీ సయ్యిద్ అజీజ్ పాషా ఆందోళన వ్యక్తం చేసారు. హిమాయత్ నగర్, మఖ్దూమ్ భవన్ లో మంగళవారం అఖిల భారత తంజీమ్-ఏ-ఇన్సాఫ్ హైదరాబాద్ జిల్లా సర్వసభ్య సమావేశం ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మొహమ్మద్ అహ్మద్ ఖాన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సయ్యిద్ అజీజ్ పాషా ముఖ్యఅతిథిగా, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈ.టి. నరసింహ విశిష్ట అతిథిగా, ఇన్సాఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మునీర్ పటేల్ గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సయ్యిద్ అజీజ్ పాషా మాట్లాడుతూ.... దేశంలో ఉన్న అసలు సమస్యల నుంచి దృష్టి మరల్చేందుకు బీజేపీ విభజన రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. గత 10 ఏళ్లుగా బీజేపీ దేశ ప్రజలకు ఏమి చేసింది, ఏమి చేయబోతుంది అని చెప్పకుండా, కేవలం మైనారిటీలనే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం చేస్తూ మళ్ళీ అధికారంలోకి వచ్చే ప్రయత్నం చేస్తుందని అన్నారు. భారతదేశం భిన్న ప్రజలు పరస్పర అవగాహనతో కలిసి జీవించే దేశం. అన్ని మతాల పట్ల గౌరవం భారతీయతలో అంతర్భాగం అన్న విషయాన్నీ ప్రధాని మోదీ గుర్తించలేక పోతున్నారని ఆవేదన చెందారు. ఎన్నికల ప్రచారంలో విద్వేష ప్రసంగాలు చేస్తూ ప్రజల ఐక్యతను దెబ్బతిస్తున్నాడని మండిపడ్డారు. ద్రవ్యోల్బణం గరిష్ట స్థాయికి చేరుకోవడం తోపాటు ఆకలి చావుల్లో భారత్ స్థానం 111 అనీ అందరికీ తెలుసున్నాని అన్నారు. బీజేపీ మోసాలను, పాపాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఈ లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ ను ఓడించి తరమికొట్టడం ఖాయం అని సయ్యిద్ అజీజ్ పాషా నొక్కి చెప్పారు. ఈ.టి. నరసింహ మాట్లాడుతూ... మోదీ నిరంకుశ విధానాల వల్ల దేశ ప్రజలు అన్ని స్థాయిలలో వేధింపులను ఎదుర్కొంటున్నారని, మైనారిటీలకు వ్యతిరేకంగా మెజారిటీ ప్రజలను రెచ్చగొట్టేలా ప్రసంగాలు చేసి ప్రధాని మోదీ తన స్థాయిని దిగజార్చుకున్నాడని తెలిపారు. హైదరాబాద్ లో కూడా ఎన్నికల ప్రచారంలో బీజేపీ, ఎంఐఎం పార్టీలు విషపూరితమైన ప్రసంగాలు చేస్తూ ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తున్నారని, శాంతికి భగ్నం కల్పించే బీజేపీ, ఎంఐఎం లకు ఈ లోక్ సభ ఎన్నికల్లో ఓడించి తగిన బుద్ధి చెప్పాలని ఈ.టి. నరసింహ కోరారు.

## రెండు వేర్వేరు పెట్టుబడుల కేసుల్లో అమాయకులను మోసగించిన నిందితులను అరెస్టు చేసిన నగర సైబర్ క్రైమ్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃబషీర్‌బాగ్‌లోని పాత పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలోగల సి.సి.ఎస్. కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం మధ్యాహ్నం నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి ప్రెస్‌మీట్‌ను నిర్వహించారు. ఈ ప్రెస్‌మీట్‌లో కంపెనీల్లో పెట్టుకబడి పెడితే అధిక లాభాలను పొందవచ్చంటూ,అమాయకులను నమ్మించి దేశ వ్యాప్తంగా సుమారు ఆరు కోట్ల మేరకు ,మోసగించిన ఇద్దరు నిందితులను నగర సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టుచేసి,వారివద్దనుంచి ల్యాప్‌టామ్,మొబైల్ ఫోన్లు,సిమ్ కార్డులు,బ్యాంకు పాస్ బుక్కులు, బ్యాంకు చెక్కులు,డెబిట్ కార్డులు, స్కానర్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ ఘరానా మోసగాళ్లు ఇప్పటివరకు దేశ వ్యాప్తంగా వీరిద్దరుకల్సి 507 కేసులు ఉన్నాయని, కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే వీరిద్దరిమీద 67 ఛీటింగ్ కేసులు నమోదు అయినట్లు సి.పి. తెలిపారు. అదేవిధంగా మరో కేసులో నలుగురు నిందితులుకల్సి సుమారు నాలుగు కోట్ల మేరు అమాయకులను పెట్టుబడుల పేరిట నిండా మోసగించి తప్పించుకుని తిరుగుతున్న నలుగురు నిందితులను సి.సి.ఎస్. పోలీసులు అరెస్టుచేసి,వారివద్దనుంచి 1.68 కోట్ల ఫ్రోజన్,చెక్కు బుక్కులు,డెబిట్ కార్డులు, పాస్ బుక్కులు, నకిలీ షెల్ కంపెనీ స్టాంపులు, మొబైల్ ఫోన్లు, ల్యాప్‌ట్యాపులు,పాస్ పోర్టు,బంగారు అభరణాలు, నకిలీ ఆధార్ కార్డులను స్వాధీనం చేసుకోవడం జరిగిందని నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి విలేకరుల సమావేశంలో వెల్లడించారు. మొదటి ఇన్‌మెస్ట్‌మెంట్ ఫ్రాడ్ కేసులో రాజస్తాన్‌లోని జోధ్‌పూర్ ప్రాంతానికి చెంఇన భురా రామ్,ఇదే ప్రాంతానికి చెందిన రాంచంద్రాలుకల్సి అమాయకులకు స్టాప్ మార్కెట్‌లో డబ్బులు పెడితే,అధికంగా లాభాలు వస్తాయంటూ వారిని నమ్మించి మోసగించిన కేసులో ఇద్దరిని సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేసినట్లు సి.పి. కొత్తకోట శ్రీనివాసరెడ్డి తెలిపారు. అదేవిధంగా రెండో కేసులో ఢిల్లీ,రాజస్తాన్‌కు చెందిన కృష్ణ ధాకా,మనోజ్‌కుమార్,ఆశుతోష్ రాజ్, మునీష్ బన్సాల్ అనే నలుగురు నిందితులుకల్సి అమాయకులకు గాలంవేసి,పాన్‌థియన్ వెంచర్ కంపెనీలో పెట్టుబడులు పెడితే,అధికంగా లాభాలను దండుకోవచ్చంటూ వాట్సప్‌లో ఆదిత్య స్టాక్ షేరింగ్ విఐపి పేరుతో అమాయకులకు మెస్సెజ్‌లు పంపడంతో అమాయకులు వారి మాటలను న మ్మి,డబ్బులను పెట్టుబడి పెట్టారు. అందుకు ఈ ఘరానా మోసగాళ్లు నకిలీ బ్యాంకు ఖాతాలు సృష్టించి,అమాయకులను నిండా మోసగించారు. వాస్తవాలను ఆలస్యంగా తెలుసుకున్న అమాయకులు తాము వీరి చేతిలో నిండా మోసపోయామంటూ సి.సి.ఎస్.కువచ్చి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడంతో, రంగంలోకి దిగిన తమ పోలీసులు మోసగాళ్ళ భరతంపట్టి,వారందరిని అరెస్టు చేసినట్లు సి.పి. శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఆన్‌లైన్ పెట్టుబడుల పాలీసీలపై పెట్టుబడి పెట్టమనే గుర్తు తెలియని వ్యక్తుల ప్రకటనలను ఏమాత్రం నమ్మవద్దని,ఇలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని,ఏలాంటి గుర్తింపులేని వెస్‌సైట్స్,యాప్స్‌లద్వారా ఏలాంటి లావాదేవీలు జరుపవద్దని ఆయన కోరారు.




## మా సంక్షేమాన్ని ఆలోచించే పార్టీలకే మా ఓట్లు - జన్ సేవా సంఘ్ నేతల వెల్లడి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఇతర రాష్ట్రాల నుండి బ్రతుకుతెరువు కోసం తెలంగాణ రాష్ట్రానికి తరలివచ్చి ,ఈ ప్రాంత అభివృద్ధికి దోహదపడిన ప్రవాసి ప్రజలకు అండగా నిలిచిన పార్టీకే మా ఓట్లు వేస్తామని జన్ సేవ సంఘ్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ పి సింగ్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం బషీర్బాగ్, ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘ్ ప్రధాన కార్యదర్శి రాజీవ్ రంజన్ చౌబే, కోశాధికారి బినీత్ కుమార్ సింగ్ లతో కలిసి వారు మాట్లాడారు. దశాబ్దాల క్రితం తెలంగాణ ప్రాంతానికి తరలివచ్చిన తాము ఈ రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములుగా నిలిచామని అన్నారు. కానీ ఈ ప్రాంత పార్టీలు తమ సంక్షేమానికి ఏ మాత్రం ప్రాధాన్యత ఇవ్వకపోవడం తమకు బాధగా ఉందని చెప్పారు. ప్రస్తుత ఎన్నికల్లో తమ ప్రవాసి ప్రజలు సరైన నిర్ణయం తీసుకునే విధంగా తాము నగర శివారులో చైతన్య యాత్రలు సాగిస్తున్నామని అన్నారు. గడపగడపకు తిరుగుతూ అందరూ ఎన్నికల్లో ఓటు వేసే విధంగా చైతన్య పరుస్తున్నామని చెప్పారు. ఈ ఎన్నికల్లో సరైన అభ్యర్థిని ఎన్నుకుంటే, ప్రవాసీల సంక్షేమానికి అండగా నిలుస్తారని అన్నారు. తమవారిని చైతన్యపరిచేందుకు చేపడుతున్న కార్యక్రమాలను, స్థానిక పోలీసులు అడ్డుకుంటున్నారని వాపోయారు. ఏ పార్టీతో సంబంధం లేకుండా తాము స్వచ్ఛందంగా జన్ సేవా సంఘ్ ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపిన, ఎలక్షన్ కమిషన్ అనుమతి ఉండాలంటూ ఒత్తిడి తెస్తున్నారని అన్నారు. రిటర్నింగ్ ఆఫీసర్ ను సంప్రదిస్తే స్వచ్ఛంద సంస్థలకు అనుమతి అవసరం లేదు అని వెల్లడించినట్లు తెలిపారు. కానీ పోలీసు అధికారుల తీరుతో తమ ప్రయత్నాలకు ఆటంకం కలుగుతుందని అన్నారు. కనుక ఎలక్షన్ కమిషన్ మా విషయంలో సానుకూల అనుమతి ఇవ్వాలని అభ్యర్థించారు. తాము బుధవారం ప్యారడైజ్ నుండి మలక్పేట వరకు సాయంత్రం 3 గంటల నుంచి 7 గంటల వరకు నిర్వహించే కారు ర్యాలీలో ప్రవాసి వాసులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఉపాధ్యక్షులు శ్రీ గోవిందు తివారి, మాజీ అధ్యక్షులు పరమానంద శర్మ, ఎల్ ఎం చౌదరి, సలహాదారులు మదన్లాల్ రావల్, ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఎండి మున్నార్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి భారీ రోడ్ షో



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :మల్కాజిగిరి పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని చైతన్యపురి డివిజన్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎల్బీనగర్ ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి బీ ఆర్ ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి, వాడ వాడలా తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.చైతన్య పురి డివిజన్ లో దిల్ సుఖ్ నగర్ సంతోషిమాత టెంపుల్ నుంచి భవాని నగర్,విద్యుత్తు నగర్,హనుమాన్ నగర్,ఇంద్రనగర్,న్యూ ఇంద్రానగర్,బాపు కాంప్లెక్స్ కొత్తపేట చౌరస్తా మీదుగా మారుతి నగర్, న్యూ మారుతి నగర్, సత్యా నగర్ క్రాస్ రోడ్ వరకు పాదయాత్ర గా సాగిన ర్యాలీ.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుంచిన కేసీఆర్ దేశంలో నెంబర్ వన్ స్థానంలో నిలిచారు. ప్రజల సంక్షేమం కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు అందుబాటులోకి తీసుకువచ్చారు.ఎక్కడా లేనివిధంగా ఎల్బీనగర్లో కనివిని ఎరుగనిరీతిలో అభివృద్ధి జరిగిందని ఎటువంటి సందేహం లేదన్నారు. ఐదు సంవత్సరాల కింద కల్లబొల్లి మాటలు చెప్పి రేవంత్ రెడ్డి మల్కాజిగిరిలో ఎంపీగా గెలిపిస్తే ఏ ఒక్కరోజు మల్కాజిగిరి పార్లమెంటుకు రాలేదు.పజ్రల సమస్యలు పట్టించుకోలేదు.హైదరాబాద్ లో వరదలు వస్తే కూడా చూసిన పాపాల పోలేదన్నారు.ఇప్పుడు సీఎం అయిన తర్వాత కూడా ఎల్బీనగర్కు ఒక్క మంచి పని చేయలేదు.నిధులు కేటాయించలేదు కొడంగల్ కు మాత్రం 3500 కోట్లు నిధులు కేటాయించుకున్నారు.వారంటీ లేని వారు గ్యారెంటీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ప్రజలకు అన్యాయం చేశారాణి ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ ఒకటి నెరవేర్చలేదన్నారు.నేను స్థానికుడిని ఆశీర్వదించండి మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి ,డివిజన్ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్,యువ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి,నాగలక్ష్మి,పక్రాష్,శరత్ చంద్ర,రవి మరియు భారస ముఖ్య నాయకులు,ఉద్యమకారులు,కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## భారత ప్రధానిగా మళ్లీ మోడీని ప్రజలు కోరుకుంటున్నాను : పులిగొల్ల శ్రీనివాస్ యాదవ్



అల్లాపూర్, మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్ యూసఫ్ నగర్ సర్దార్ నగర్ లో మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపు కై బిజెపి మేడ్చల్ జిల్లా సెక్రెటరీ పులి గోల్ల శ్రీనివాస్ యాదవ్ డోర్ టు డోర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానికులను కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఈటల రాజేందర్ ను గెలిపించాలని కోరారు. మల్కాజిగిరి ఎంపీగా రాజేందర్ ఎన్నికైతే అల్లాపూర్ అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. కావున ఈటల రాజేందర్ ను గెలిపించుకుని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సునీల్ జాదవ్, అంకిత్ సింగ్, మామాజీ, పూజారాం, రవి యాదవ్, జయ భాగ్య సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల రాజ్యాధికారం కోసం జర్నలిస్టులు పూనుకోవాలి

● బీసీలంతా ఏకమైతేనే రాజ్యాధికారం ● రాజ్యాధికారం కోసం మరో ఉద్యమం చేపట్టాలి ● బీసీ జర్నలిస్టులు సోషల్ మీడియా వారియర్లుగా మారాలి ● బిజెపి ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్ ● బీసీలను అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరం ఉంది ● సీనియర్ జర్నలిస్ట్ సిల్వేరి శ్రీశైలం

హైదరాబాద్, మేజర్ న్యూస్: బీసీలు రాజ్యాధికారం చేపట్టేందుకు జర్నలిస్టులు పూనుకోవాలని రాజ్యసభ సభ్యులు బిజెపి జాతీయ ఓబీసీ సెల్ అధ్యక్షుడు డాక్టర్ కే లక్ష్మణ్ అన్నారు. మంగళవారం హైదరాబాదులోని హోటల్ సెంట్రల్ కోర్టులో బీసీ జర్నలిస్టుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్ మాట్లాడుతూ బీసీల రాజ్యాధికారం కోసం బీసీ జర్నలిస్టులు సోషల్ మీడియా వారియర్లుగా మారాల్సిన అవసరం ఉందన్నారు. అగ్రకులాల చేతిలో మీడియా సంస్థలు ఉన్నప్పటికీ పనిచేస్తున్నది బీసీ జర్నలిస్ట్ లేనని ఈ సందర్భంగా తెలిపారు.



దశగా బీసీ జర్నలిస్టులు ముందు వరుసలో ఉండాలని పిలుపునిచ్చారు.

**బీసీలను చైతన్యపరిచేందుకే బీసీ జర్నలిస్టుల భవిష్యత్తు కార్యచరణ**
**సీనియర్ జర్నలిస్ట్ మ్యాడం మధుసూదన్**



సీనియర్ జర్నలిస్ట్ మేడం మధుసూదన్ మాట్లాడుతూ సమాజంలో ఉన్న బుద్ధి జీవులుగా కొనసాగుతున్న బీసీ జర్నలిస్టులు అందరమేకమై బిసి రాజ్యాధికార దిశగా పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గ్రామ గ్రామాన రాజకీయ చైతన్యం కోసం కృషి చేస్తామన్నారు



**97 శాతం మీడియా అగ్రకులాల చేతుల్లోనే**
**బిజెపి ఓ బి సి మోర్చ నాయకురాలు నాగ పరిమళ**

బిజెపి ఓబీసీ సెల్ నాయకురాలు నాగ పరిమళ మాట్లాడుతూ దేశంలో 97 శాతం మీడియా సంస్థలు అగ్రకులాల చేతిలోనే ఉన్నాయని బీసీ రాజకీయ నేతలకు సంబంధించిన వార్తలు సమాచారాన్ని కేవలం మూడు శాతమే అందిస్తున్నాయని ఇది దురదృష్టకర పరిణామన్నారు. బీసీ జర్నలిస్టులు ఏకమై ఎక్కడికక్కడ సోషల్ మీడియా ద్వారా సమాజంలో అత్యధిక శాతం ఉన్న బీసీల పక్షాన ముందు వరుసలో ఉండి పోరాటాన్ని కొనసాగించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం బీసీలకు మోసం చేసే విధంగా ప్రయత్నిస్తుందన్నారు.



**బీసీ నేతలను తొక్కేస్తున్నారు**
**సీనియర్ జర్నలిస్ట్ ప్రభంజన్ యాదవ్**

సీనియర్ జర్నలిస్ట్ ప్రభంజన్ యాదవ్ మాట్లాడుతూ అనాదిగా అగ్రకులాల నేతలు అందరూ ఏకమై ఎదుగుతున్న బీసీ నాయకులను అణగదొక్కే ధోరణి మొదటి నుండి వస్తుందని అన్నారు. బీసీ జర్నలిస్టులు అందరి ఏకమై అగ్రకుల నాయకుల ఆధిపత్యాన్ని తగ్గించి, బీసీ నాయకత్వాన్ని ప్రోత్సహించాలని జర్నలిస్టులను కోరారు.



**బీసీలలో సోమరితనం తగ్గి రాజకీయ చైతన్యం పెరగాలి సీనియర్ జర్నలిస్టు ఉప్పు సత్యనారాయణ**

సీనియర్ జర్నలిస్టు ఉప్పు సత్యనారాయణ మాట్లాడుతూ బీసీలలో రాజకీయ చైతన్యం లేకపోవడం మూలంగానే ఇంకా అగ్రకులాల చేతిలో అధికారం ఉంటుందని బీసీలంతా ఏకమై రాజ్యాధికార దిశగా పోరాటం చేసి బీసీ రాజ్యాధికారాన్ని సాధించుకోవాలన్నారు. కార్యక్రమంలో జర్నలిస్టులు గోపి యాదవ్, కోట్ల చంద్రకాంత్, సతీష్ ముదిరాజ్, తేళ్ల హరికృష్ణ, కార్టూనిస్ట్ నారు తదితరులు పాల్గొన్నారు.

**బీసీలను అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరం ఉంది:**
**సీనియర్ జర్నలిస్ట్ సిల్వేరి శ్రీశైలం**



బీసీ జర్నలిస్టుల సమావేశానికి అధ్యక్షత వహించిన సీనియర్ జర్నలిస్టు శిల్వేరి శ్రీశైలం మాట్లాడుతూ బుద్ధి జీవులైన జర్నలిస్టులు అందరికమై బీసీ రాజ్యాధికార దిశగా కార్యచరణ రూపొందించాలని సూచించారు. బీసీ జర్నలిస్టుల వాదం గ్రామ గ్రామాన ప్రతి ఒక్కరిని ఆలోచించే విధంగా కార్యచరణ రూపొందించి భవిష్యత్తులో బీసీ జర్నలిస్టులు పెద్దన్న పాత్ర పోషిస్తేనే బీసీల రాజ్యాధికారం సాధ్యమన్నారు.

**ప్రభుత్వాలు మారినా అగ్రకులాలకే ప్రధాన పదవుల్లో అగ్ర తాంబూలం**
**కాళోజీ టీవీ సీఈఓ దాసరి శ్రీనివాస్**



కాళోజి టీవీ సీఈవో దాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ఎన్నికల్లో ప్రభుత్వమే మారిందని వెలమ దొర ప్రభుత్వం పోయి రెడ్డి అధికారంలోకి వచ్చారని ద్వారా బీసీలకు న్యాయం జరగదని అన్నారు. రాజకీయపరంగా పదవులతో పాటు ఇత ర కార్పొరేషన్ చైర్మన్ పదవుల్లో సైతం అగ్రకులాలకు అగ్ర తాంబూలం వేశారన్నారు.



**బీసీలను రాజ్యాధికారం కోసం మరో ఉద్యమం రావాలి**
**సీనియర్ జర్నలిస్ట్ సతీష్ కమల్**

సీనియర్ జర్నలిస్ట్ సతీష్ కమల్ మాట్లాడుతూ బీసీలకు రాజ్యాధి కారం రావాలంటే రాజకీయ ఒత్తిడి తీసుకొచ్చే మరో ఉద్యమం జరగాలని తద్వారా అనే బీసీలకు రాజ్యాధికారం సాధ్యమ వు తుందన్నారు. ఆ



## లోక్‌సభ ఎన్నికలకోసం 14వేల మంది పోలీసు సిబ్బందితో భారీ బందోబస్తు

**నగర పోలీస్ కమీషనర్ కె.శ్రీనివాసరెడ్డి**



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మే,13వ తేదిన జరుగనున్న లోక్‌సభ ఏన్నికల నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా హైదరాబాద్ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో కేంద్ర పోలీసు బలగాల తోపాటు మరో 14వేల మంది పోలీసు సిబ్బందిని ఏన్నికల విధుల్లో విధులు నిర్వహించేందుకు పోలీసు బలగాలను రంగంలోకి దింపుతున్నట్లు హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి తెలిపారు. తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ఏన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు నగరంలోని సమస్యాత్మక,కీలకమైన పోలింగ్ కేంద్రాల్లో ఏలాంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటుచేసుకోకుండ ఉండేందుకుగాను అ ప్రాంతాల్లో కేంద్ర బలగాలను రంగంలోకి దింపుతున్నట్లు ఆయన చెప్పారు. కేంద్ర ఏన్నికల సంఘం హైదరాబాద్ నగరానికి 22 కకంపెనీల సెంట్రల్ పోలీసులను అందజేసిందని,క్రిటికల్ స్పాట్‌లుగా వర్గీకరించబడిన ఏ.ఎస్.డి. (అబ్సెంట్ షిఫెడ్ అండ్ డెడ్) పోలీస్ స్టేషన్లపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించినట్లు ఆయన చెప్పారు. మే,13న పోలీసు పికెట్లు,క్విక్ రెస్పాన్స్ టీమ్‌లు(క్యూ.ఆర్.టి.),స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ (ఎస్.ఎస్.ఎఫ్.),ఇంటెలిజెన్స్ కలెక్షన్ టీమ్‌లు ఎన్ని కల విధుల్లో పాల్గొంటాయన్నారు. ఏన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పంపిణీ, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాలవద్ద భారీ పోలీసు బందోబ స్తునుకూడ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఏల క్ట్రానిక్ ఓటింగ్ మిషిన్లు (ఈ.వి.ఎం.)తో కూడిన స్ట్రాంగ్ రూమ్‌లకు సి.ఏ.పి.ఎఫ్.,ఆర్మ్‌డ్ రిజర్వ్,ఔటర్ సెక్యూరిటీ రింగ్‌లో సాధారణ పోలీసులు భద్రత కల్పిస్తారని సి.పి. శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. తమ పోలీసులు ఇప్పటివరకు రూ.18కోట్ల నగదును,వాహనాల తనిఖీల్లో మరో రూ.12కోట్ల విలువైన బంగారం, వెండి, మద్యం,డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రాలవద్ద ఏలాంటి వ్యక్తులైన ఘర్షణకు దిగితే,వారిమీద కఠిన చర్యలు తప్పవని సి.పి. శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు.

నగరంలో ఏన్నికల ప్రక్రియ శాంతియుతంగా నిర్వహించేందుకు,విధి నిర్వహణలోనున్న తమ పోలీసులకు నగరవాసులు,ఎన్నికల్లో పోటీ చేస్తున్న వారు, ఇతరులందరు పూర్తిగా సహకరించాలని ఆయన కోరారు.

### ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతీ కార్యకర్త సైనికుడిలా కృషి చేయాలి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : గత ఎంపీ ఎన్నికలో రేవంతడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించిన ఘనత మాల్కాజ్గిరి పారమెంటుకు చెందిన ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలదేనని, అదే స్ఫూర్తితో రానున్న ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త సైనికుడి వల్లే పని చేయాలని కొలన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పృథ్వి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మామిళ్ళపల్లి శ్రీనివాస్, వర్మ రాజు, ఏలూరి సత్య (నాని), లింగాల గంగాధర్, ముదునూరి కృష్ణంరాజు, ప్రసాద్, ప్రశాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న కాంగ్రెస్ సర్కార్

**- భాజపా దేవుడి పేరుతో ఓట్ల అడగటం సమంజసమా? - కుటుంబం కోసమే పాలన సాగించిన టిఆర్ఎస్ - టిపిసి సేవాదళ్ అధ్యక్షులు విద్యల జితేందర్**



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ ; మల్కాజ్గిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి కి ఎల్బీనగర్ నియోజకవర్గం లో భారీ మెజార్టీ ఇవ్వాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ అన్నారు. మంగళవారం చంపాపేట్ డివిజన్ పరిధిలోని బై రామల్ గూడ ప్రాంతంలో వివిధ కాలనీలో నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జితేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలలో ఐదు గ్యారంటీలను ఇచ్చిన మాట ప్రకారం 100 రోజుల్లో అమలు చేయడం జరిగిందన్నారు. కొన్ని ప్రాంతాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నందున అవి అమలు కాలేదని పార్లమెంట్ ఎన్నికల కోడ్ అనంతరం ప్రతి ఒక్కరికి అమలు అవుతుందన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం లో పట్నం సునీత మహేందర్ రెడ్డి కి భారీ మెజార్టీ వచ్చే విధంగా ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. గత పది సంవత్సరాలు రాష్ట్రంలో బి ఆర్ఎస్ ప్రభుత్వం దేశంలో బిజెపి ప్రభుత్వం తమ ఇష్టానుసారంగా ప్రభుత్వాలను కొనసాగించారని ఆయన అన్నారు . దేవుడి పేరుతో బిజెపి ఓటు అడగడం సమంజసం కాదన్నారు. ప్రతి ఒక్కరికి దేవుడంటే భక్తి ఉంటుందని గుళ్లో దేవుడు ఉండాలి ఎదలో భక్తి ఉండాలన్నారు. బి ఆర్ఎస్ ప్రభుత్వం తమ కుటుంబం బాగుపడటానికి అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటా ప్రజలను తప్పుదోవ పట్టించారని ఆయన అన్నారు .రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఏడవ తేదీ నుంచి 5 ఎకరాల పైన ఉన్న వారందరికీ ప్రతి ఒక్కరికి రైతుబంధు బ్యాంకుల్లో పడే విధంగా ముఖ్యమంత్రి హామీని నిలబెట్టుకున్నారని అన్నారు. ప్రతి ఒక్కరికి బ్యాంకు ఖాతాలో రైతుబంధు పడినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కి మిద్దెల జితేందర్ ధన్యవాదములు తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆగస్టు 15 లోపు బ్యాంకు రుణాలు మాఫీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొక్కొండ సూర్య ప్రకాష్ గుప్తా ,గ్యారగోని ప్రవీణ్ గౌడ్ ,రఘునందన్ రెడ్డి, క్రాంతి, జంగయ్య తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఓవైసికి మద్దతుగా ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ ఎన్నికల ప్రచారం



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ఃహైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం మజ్లీస్ పార్టీ అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీకి మద్దతుగా కార్వాన్ ఏమ్మెల్యే మంగళవారం ప్రత్యేకంగా కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్‌తోకల్సి నియోజకవర్గంలోని హకీం షా కాలనీ,నిజాం కాలనీ, అల్ హకీం షా కాలనీ,యూసుఫ్ టెక్రీ తదితర బస్తీల్లో పాదయాత్రచేసి ఏన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్వాన్ నియోజకవర్గంలో ఎం.పి. నిధులకింద వందలాది కోట్ల అభివృద్ధి పనులు చేపట్టడంలో మజ్లీస్ పార్టీ అధినేత, లోక్‌సభ ఎం.పి. అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసి ఎంతో సహకారం అందించారని ఆయన స్థానిక ఓటర్లకు వివరించారు. త్వరలో జరిగే ఏన్నికల్లో పతంగ్ గుర్తుకే ఓటువేసి మజ్లీస్ పార్టీ అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన అభ్యర్థించారు.

## సునీతమ్మ గెలుపు కోసం మస్తాన్ రెడ్డి ఇంటింటి ప్రచారం



అల్లాపూర్, మేజర్ న్యూస్ : మల్కాజ్‌గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునితా మహేందర్ రెడ్డి గెలుపు కోసం అల్లాపూర్ డివిజన్ వివేకానంద నగర్ లో యువ నాయకుడు దేవరింటి మస్తాన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీ బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, డివిజన్ పర్యవేక్షకులు విఠల్ రెడ్డి, రాఘవేంద్ర, డివిజన్ అధ్యక్షుడు మొయినుద్దీన్ తో కలిసి ఓటర్లను కలిసి సునీతమ్మను గెలిపించాలని కోరారు. రేవంత్ పాలనలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని.. ఎంపీగా సునీతమ్మను గెలిపిస్తే మరింత అభివృ ఎద్ది జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహ యాదవ్, ప్రధాన కార్యదర్శి కనకయ్య ముదిరాజ్, సీనియర్ నాయకులు సుంకన్న, శ్రీనివాస్ రెడ్డి, రవి ముదిరాజ్, నాగిరెడ్డి, రంగారావు, సాయిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, కృఎష్ణమూర్తి, జావీద్, జమీల్ , అబ్దుల్, సాజద్, రాబర్ట్, మోహన్, శరత్, సుధాకర్ రెడ్డి, రాజా రెడ్డి, ఆది నారాయణ, సతీష్ రెడ్డి, రామా రావు, సత్యనారాయణ, భాను ప్రకాష్ తో మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో బిజెపిలోకి చేరికలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఎన్నికల తేదీ దగ్గర పడుతున్న కొద్దీ భారతీయ జనతా పార్టీలోకి ఇతర పార్టీలను మంచి వలసలు జోరుగా సాగుతున్నాయి. మంగళవారం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన 6వ డివిజన్ కార్పొరేటర్ మమత ప్రవీణ్ తన అనుచరులతో కలిసి బిజెపిలో చేరారు. వారికి చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి బంజారా హిల్స్ లోని ఆయన నివాసంలో కాషాయ కండువాలు కప్పి భారతీయ జనతా పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మరోవైపు చేవెళ్ల నియోజకవర్గం పాల్గుట్ట గ్రామానికి చెందిన సుమారు వంద మంది కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలు బిజెపి సీనియర్ నాయకులు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరగా వారికి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అటు కాంగ్రెస్ పార్టీకి ఇటు భారత రాష్ట్ర సమితికి కాలం చెల్లిందని అన్నారు. దేశం మొత్తం మోదీ హవా నడుస్తోందని చెప్పారు. మన రాష్టంలోనూ భారతీయ జనతా పార్టీ 12 నుండి 15 స్థానాల్లో విజయం సాధించబోతుందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆశాభవం వ్యక్తం చేశారు. కార్యకర్తలు కష్టపడి పనిచేయడంతోనే తాను చేవెళ్లలో రెండు లక్షల పైచిలుకు ఓట్లతో విజయం సాధించబోతున్నానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్, కొలన్ శంకర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, మీర్పెట్ మున్సిపల్ అధ్యక్షులు పెండ్యాల నరసింహ, బడంగ్ పేట మున్సిపల్ అద్యక్షులు వెంకట్ రెడ్డి,కార్పొరేటర్లు నీలా రవి నాయక్, శ్రవణ్ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కిషన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

**-ఎమ్మెస్పీ హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి డప్పు మల్లికార్జున్ మాదిగ**



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజకవర్గం బౌద్ధనగర్ డివిజన్ పార్సిగుట్ట నుండి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మార్పీఎస్, సికింద్రాబాద్ ఇంచార్జ్ తుమ్మల శివప్రసాద్ మాదిగ ఆధ్వర్యంలో బౌద్ధనగర్ డివిజన్, సంజీవపురం, న్యూ అశోక్ నగర్, రాజీవ్ నగర్, అంబానగర్, అంబర్ నగర్, ఈశ్వర్ బాయ్ నగర్, అల్లాడి రాజ్ కుమార్ నగర్, మధురానగర్ బస్తీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా ఎమ్మెస్పీ, హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి డప్పు మల్లికార్జున్ మాదిగ మాట్లాడుతూ మాదిగలు మరియు ఉపకులాల ప్రజలను మోసం చేసిన టీఆర్ఎస్ పార్టీని కాంగ్రెస్ పార్టీని ఈ ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. మాదిగలకు అండగా నిలబడ్డ భారత ప్రధాని నరేంద్రమోడీకి, అండగా నిలబడడం మాదిగ మరియు మాదిగ ఉపకులాల బాధ్యతగా గుర్తుంచుకోవాలి అలాగే మాదిగల ఆత్మబంధువు జి. కిషన్ రెడ్డి గెలుపు కోసం నిరంతరం శ్రమించాలని పిలుపునిచ్చారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగల ప్రాతినిధ్యం లేకుండా చేసిన కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. అలాగే కాంగ్రెస్ పార్టీ మాదిగల ఓట్లు అడిగే హక్కు లేదని మాదిగ వాడలకు ఉపకులాల వాడలకు రానివ్వద్దని పిలుపునిచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల అధికారంలో ఉండి మాదిగలకు మోసం చేసి మళ్లీ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని విమర్శించారు. మాదిగలకు అండగా నిలబడ్డ బీజేపీని భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ అలాగే కిషన్ రెడ్డికి అండగా నిలబడి సికింద్రాబాద్ పార్లమెంటుకు అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న, ఎంఎంఎస్ హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి సూరారం సుజాత మాదిగ, నందారం సీతారాం మాదిగ, కుమార్ మామిడి మల్లేష్ మాదిగ, గనగంటి విజయ్ మాదిగ, డప్పు మహేష్ మాదిగ, మధు వీరభద్ర కనకం కుమార్ మాదిగ, మొదలగు నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలందరి గుండెల్లో మోడీ : కొండా సంగీతారెడ్డి





హైదరాబాద్, మేజర్ న్యూస్ : దేశంలోని ప్రతి ఒక్కరి గుండెల్లో నరేంద్ర మోడీ నిలిచిపోయారన్నారు చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారి సతీమణి కొండా సంగీత రెడ్డి. మంగళవారం ఉదయం వికారాబాద్ పట్టణంలోని ఓల్డ్ గంజ్ ప్రాంతంలో తన భర్త గెలుపుని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా సంగీత రెడ్డి కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను వారికి వివరించారు. దేశాన్ని ఆర్థికంగా ముందుకు తీసుకుపోతున్న నరేంద్ర మోడీ గారిని మూడవ సారి ప్రధానిని చేయాలని పిలుపునిచ్చారు. అటు నరేంద్ర మోడీ ఇటు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఇలాంటి అవినీతి ఆరోపణలు లేకుండా క్లీన్ ఇమేజ్ ఉన్న నాయకులని అలాంటి వారే నిస్వార్థంతో ప్రజాసేవ చేస్తారని ఆమె తెలిపారు. మే 13న ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా తరలి వచ్చి పోలింగ్ లో పాల్గొనాలని కోరారు. మీ అమూల్యమైన ఓటును కమలం పువ్వు గుర్తుపై వేసి రెండు లక్షల ఓట్ల భారీ మెజార్టీతో కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించాలని సంగీతారెడ్డి కోరారు. ఇంటింటి ప్రచారంలో వికారాబాద్ జిల్లాకు చెందిన భారతీయ మహిళా మోర్చా నాయకురాళ్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాగిడి లక్ష్మా రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించండి



అల్లాపూర్, మేజర్ న్యూస్ : కూకట్పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ బ్లాక్, బ్లాక్, లలో మంగళం మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా గౌరవ ఎమ్మెల్యే శ్రీ మాధవరం కృఎష్ణారావు గారి ఆదేశాల మేరకు కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ గడపగడపకు ప్రచారం నిర్వహిస్తూ ప్రతి ఒక్కరు కూడా కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.



ఎల్బీ నగర్ ఓల్డ్ విలేజ్ నందు మాల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి తో కల్సి ప్రచారం చేస్తున్న జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్, లింగో జిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్

# అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలి!

## జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డి ఆదేశం




హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జలమండలి అధికారులు సమస్యాత్మకమైన రోజూ క్షేత్ర స్థాయిలో పర్యటించాలని ఎండీ సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో ఎండీ సుదర్శన్ రెడ్డి మంగళవారం జలమండలి అధికారులతో సమీక్ష నిర్వహించారు. నగరంలో తాగునీటి సరఫరా, ట్యాంకర్ మేనేజ్ మెంట్ స్ట్రాటజీ, ఎంసీసీ ఫిర్యాదులు, చలివేంద్రాల నిర్వహణపై వివరాలు ఎండీ అడిగి తెలుసుకున్నారు. ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా ట్రిప్పుల సంఖ్య పెంచాలని చెప్పారు. ఎంసీసీ ఫిర్యాదులపై దృష్టి సారించాలన్నారు. అలాగే వాట్సాప్, ఫేస్ బుక్, ఎక్స్ వంటి సామాజిక మాధ్యమాల్లో వచ్చే ఫిర్యాదులపై ఆరా తీశారు. కలుషిత నీటి ఫిర్యాదులు వస్తే.. తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. చలివేంద్రాల సంఖ్య పెంచాలన్నారు. అవసరమైన చోట్ల వాటిని ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. నిర్దేశిత సమయంలో ప్రజలకు వాటి ద్వారా తాగు నీరు అందించాలన్నారు. మరోవైపు జలమండలి ఉన్నతాధికారులు సమస్యాత్మకమైన ప్రాంతాల్లో రోజూ క్షేత్ర స్థాయిలో పర్యటించాలని చెప్పారు. అవసరమైతే సంబంధిత ప్రాంతాల్లో ఆకస్మిక పర్యటనలు చేయాలన్నారు. కింది స్థాయి సిబ్బంది సమస్యలు అడిగి తెలుసుకోవాలని పేర్కొన్నారు. క్వాలిటీ వింగ్ అధికారులు నీటి నాణ్యతలో రాజీ పడకూడదన్నారు. తగిన మోతాదులో క్లోరిన్ శాతం ఉండేలా చూడాలని సూచించారు. వర్షాకాల ప్రణాళిక కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. కార్మికులు, సిబ్బందికి ఇచ్చే రక్షణ పరికరాలు సరిపడా ఉన్నాయో లేదో చూసుకోవాలన్నారు. పని జరిగే ప్రాంతంలో రక్షణ చర్యలు చేపట్టేలా చూడాలని ఆదేశించారు. ఎస్పీటీ వాహనాల ద్వారా పర్యవేక్షించాలని తెలిపారు. సీవరేజ్ ఓవర్ ఫ్లో సమస్యలు రాకుండా.. సివర్ జెట్టింగ్ మిషన్లు ఉపయోగించుకోవాలన్నారు. ఈ సమీక్షలో డైరెక్టర్ ఆపరేషన్స్ - 1 అజ్మీరా కృష్ణ, రెవెన్యూ డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్, డైరెక్టర్ ఆపరేషన్స్ - 2 స్వామి, టెక్నికల్ డైరెక్టర్ రవి కుమార్, సీజీఎంలు, జీఎంలు ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

## హరిహరపురం కాలనీలో సీనియర్ సిటిజన్స్ అవగాహన ర్యాలీ

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని హరిహరపురం కాలనీ సీనియర్ సిటిజన్స్ కోరారు. ఈ మేరకు హరిహరపురం కాలనీ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు మంగళవారం ఉదయం కాలనీ పుర వీధులలో ప్లే కార్డుల ప్రదర్శన నిర్వహించారు. మే 13 వ తేదీన ప్రతి ఓటరు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి పోలింగ్ బూత్‌కు వెళ్లి ఓటు హక్కును సద్వినియోగంచేసుకోవాలని కోరారు. వివిధ రకాల నినాదాలతో కూడిన ప్లే కార్డులు ప్రదర్శిస్తు కాలనీ పుర వీధులలో తిరుగుతు రాజ్యాంగం కల్పించిన హక్కును సద్వినియోగం చేసుకోవాలని హరిహరపురం కాలనీ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రసిడెంట్ స్వతంత్రరెడ్డి, జనరల్ సెక్రటరీ శ్రీరాయుడు ఈశ్వరరావుల ఆధ్వర్యంలో అవగాహన ప్రదర్శన నిర్వహించి కాలనీ వాసులను చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటి జన్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏ.వి. రమణ, రఘుపతిరావు, ట్రెజరర్, సీనియర్ సిటిజన్స్ అయిన డాక్టర్ ఎన్. నారాయణరెడ్డి, తులసన్న, రవీంద్రకుమార్, శ్రీమతి వనజాక్షి, వెంకటయ్య, రంగనాథం, పులజాల రవీంద్రరావు, నర్సింహ్మాచార్యులు,



సంజీవరెడ్డి, సంతోష్‌కుమార్, ఎం.జి.కె రావు, డాక్టర్ భగవాన్‌రెడ్డి, నారాయణమూర్తి, టి. రవీందర్‌రెడ్డి, ఎస్. రాములు, కృష్ణ, అర్జున డి. విజయభస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యంగా కలిసి పనిచేసి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపిద్దాం : ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



దుందిగల్ మేజర్ న్యూస్ : టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అంతా కలిసికట్టుగా ఐకమత్యంతో పనిచేసి, పార్లమెంట్లో తెలంగాణ వాణిని వినిపించే నాయకుడు మన ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి మల్కాజిగిరి గడ్డపై బిఆర్ఎస్ జండా ఎగరవేద్దామని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ.వివేకానందలు పేర్కొన్నారు. మంగళవారం 127 రంగారెడ్డి రంగారెడ్డి డివిజన్ కార్పొరేటర్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి గెలుపుకై ఇంటింటి ప్రచార నిర్వహణపై నిర్వహించిన ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ముఖ్య అతిథులుగా హాజరై నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారంలో చేయవలసిన విధానాలపై పలు విషయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ పార్టీల గెలుపుతో తెలంగాణకు ఎటువంటి న్యాయం జరగదని అదే బిఆర్ఎస్ పార్టీ ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపిస్తే మల్కాజిగిరి పార్లమెంట్లోని సమస్యలపై పార్లమెంట్లో కొట్లాడి మన హక్కులను సాధించుకోవడంతో పాటు అధిక నిధులు రాబట్టవచ్చున్నారు. గత ఐదేళ్ల క్రితం రేవంత్ రెడ్డిని గెలిపిస్తే ఎంతో అభివృద్ధి జరుగుతుందని ఊహించిన మల్కాజ్గిరి ప్రజలకు అభివృద్ధి పోగా అవస్థలే మిగిలాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బి.విజయ శేఖర్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, సీనియర్ నాయకులు జల్దా లక్ష్మి నాద్, అబ్దుల్ ఖాదర్, కార్తీక్, రమ్మీ గౌడ్, మహిళా నాయకురాలు రాణి, ప్రవీణా, మహబూబ్ బీ, పలు సంక్షేమ సంఘాల సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఐఎస్ సదన్ డివిజన్‌లో ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్ ఎన్నికల ప్రచారం

హైదరాబాద్ మేజర్ న్యూస్ ::యాఖుత్ పుర నియోజకవర్గ పరిధిలోని ఐఎస్ సదన్ డివిజన్ లో స్థానిక ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు మరియు ఎంపీ అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీ గురించి డివిజన్లోని ప్రజలతో మామైక్యమై ఇంటింటికి వెళ్లి తమ పార్టీ కి ఓటేసి గెలిపిస్తే హైదరాబాద్ కి వచ్చే సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి పనుల గురించి వివరించాలని జరిగింది.మే 13న ప్రతి ఒక్కరు ఓటును వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు



# కారు గుర్తుకు ఓటేద్దాం - రాగిడిని గెలిపిద్దాం

## ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమల్కాజ్‌గిరి పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా మంగళవారం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని రాజీవ్‌గాంధీ పార్క్‌లో వాకర్స్‌ను కలిసి కారు గుర్తుకు ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వాకర్స్ పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. గతంలో పార్కులో ఆర్.ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందని, కానీ దానిని ఇప్పటికీ ప్రారంభించడం లేదన్నారు. వాకింగ్ ట్రాక్ మరమ్మతులు చేయాలని కోరారు. ఓపెన్ జిమ్స్ నందు మరిన్ని పరికరాలు పెంచాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుత ఎన్నికల అనంతరం పార్కులో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగ ర్ డివిజన్ బీఆర్ఎస్ ప్రసిడెంట్ కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, మునగాల రాఘవేందర్‌రావు, ముద్దగౌని సుమన్‌గౌడ్, సామ బుచ్చిరెడ్డి, మాధవరం నర్సింగ్‌రావు, అనిల్ చౌదరి, పోగుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# వనిత భౌతికకాయానికి ఎంపీఆర్ నివాళి



కాప్రా మేజర్ న్యూస్ ..కాప్రా మాజీ కౌన్సిలర్ రాజేందర్ తమ్ముడి కూతురు వంపుగూడ కు చెందిన వనిత అనారోగ్యంతో మృతి చెందడంతో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి వనిత కుటుంబ సభ్యుల ను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు, పరామర్శించిన వారిలో కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి కాంగ్రెస్ సీనియర్ నాయకులు సీతారాం రెడ్డి,పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# మలక్‌పేట పిఎస్‌లో మోత్కుపల్లిపై ఫిర్యాదు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని దూషించడం అమానుషం

## టిపిసిసి జనరల్ సెక్రెటరీ, కార్పొరేటర్ చేకొలేకర్ శ్రీనివాస్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఇష్టం వచ్చినట్టుగా దూషించటమే కాకుండా, ఏక వచనంతో సంబోధించిన సీనియర్ నాయకులు మోత్కుపల్లి నరసింహులపై చర్యలు తీసుకోవాలంటు మలక్పేట పిఎస్ లో టిపిసిసి జనరల్ సెక్రెటరీ చేకోలేకర్ శ్రీనివాస్ మంగళవారం ఫిర్యాదు చేశారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్నదని చెప్పుకునే వ్యక్తి, రాష్ట్ర ముఖ్య మంత్రిని గౌరవించడం తెలియకపోవడం తన అజ్ఞానానికి నిదర్శనం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరాక పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి మాట్లాడాలి తప్ప, తన ఇష్టం వచ్చినట్లుగా ప్రవర్తిస్తానంటే చెల్లుబాటు కాదని అన్నారు. తన మాటల వల్ల కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తల ఆత్మాభిమానం ,మనోభావాలు గాయపడ్డాయని ఆవేదన చెందారు. మరో మారు ముఖ్య మంత్రిపై అవాకులు చవాకులు పేలకుండా తమ ఫిర్యాదు ద్వారా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇన్స్పెక్టర్ను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల అధ్యక్షులు లింగాల శ్రీనివాస్ గౌడ్, చక్రపాణి రాహుల్ సింగ్ ,ఎండి షాకీల్, సైదా ఖాన్, మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ తెలంగాణలో రజాకార్ల పాలన

▶▶ 4 నెలల్లో 4 దిక్కుల దాడులు పెరిగాయి ▶▶ ఎస్టీ యువకుడిపై పాతబస్తీ మూక దాడిపై అందెల శ్రీరాములు ఆగ్రహం ▶▶ నిమ్స్ ఆస్పత్రిలో బాధితుడికి పరామర్శ





హైదరాబాద్, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 4 నెలల్లోనే తెలంగాణ వ్యాప్తంగా ఓ వర్గం హిందూవులపై దాడులకు దిగుతున్నారని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్ చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.మొన్న బీఎన్ రెడ్డి సాగర్ కాంప్లెక్స్ వద్ద పండ్లు అమ్మే పాతబస్తీకి చెందిన గంజాయి మూక దాడిలో తీవ్రంగా గాయపడిన గుర్రంగూడకు చెందిన సబావత్ రాజు నాయక్ ను నిమ్స్ ఆస్పత్రిలో పరామర్శించారు.ఈ సందర్భంగా శ్రీరాములు అందెల మాట్లాడుతూ... మూక దాడిని తీవ్రంగా ఖండించారు. ఓ వర్గం ఆటవిక చర్యలకు పాల్పడుతున్నా.. కాంగ్రెస్ ప్రభుత్వం శాంతిభద్రతలను కాపాడటం లేదని ఆరోపించారు. దేశంలో కాంగ్రెస్ పాలిత ప్రాంతాల్లో మతోన్మాదులు రెచ్చిపోతున్నారని.... అందుకు నిదర్శనమే మొన్న కర్ణాటకలో విద్యార్థిని హత్య అన్నారు. రేవంత్ బాబా వచ్చాక... ఉప్పల్ చంగి చర్లలో హోళీ వేడుకల్లో దేవుడి పాటలు పెట్టుకున్న మహిళలు, గర్భిణులు, చిన్నారులపై మైనార్టీ వర్గం చేసిన దాడులను అందెల శ్రీరాములు గుర్తు చేశారు. మంచిర్యాలలో హనుమాన్ మాలధారణలో ఉన్న చిన్నారిని బడిలోకి రానివ్వలేదన్నారు. ఇలా కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చాక నాటి బీఆర్ఎస్, రాజకార్ల పాలనను కొనసాగిస్తున్నాయని మండిపడ్డారు.హిందూవులంతా తిరగబడి అల్లరి మూక లను తరమి కొడతామని హెచ్చరించారు శ్రీరాములు యాదవ్.బాధిత రాజు కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులను ఓదార్చారు. అండగా ఉంటామని హామీ ఇచ్చారు అందెల. ప్రభుత్వం రాజు కుటుంబానికి ఆర్థిక సహాయం, ఆస్పత్రి ఖర్చులు భరించాలని శ్రీరాములు యాదవ్ డిమాండ్ చేశారు.నిమ్స్ ఆస్పత్రిలో పరామర్శించిన వారిలో బడంగ్ పేట కార్పొరేషన్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, గుర్రంగూడ కార్పొరేటర్ గడ్డం లక్ష్మారెడ్డి సహా బాధితుడి బంధువులు ఉన్నారు.

# నరేంద్ర మోడీ మెజారిటీ హిందువులకు అన్యాయం చేస్తున్నాడు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :

ప్రధాని మోడీ క్షేమమే, దేశ క్షేమమని .. తాను గెలిస్తే , దేశం గెలిచినట్టుగా చిత్రిస్తూ దేశములోని మెజారిటీ హిందువులకు అన్యాయం చేస్తున్నాడని మాజీ న్యాయమూర్తి చంద్ర కుమార్ వాపోయారు. మంగళవారం ఇండియా కూటమికి మద్దతుగా, బిజెపి మతోన్మాద శక్తులను ఓడించాలంటూ జరిగిన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొ ని ప్రసంగించారు... దేశ ప్రధాని అందరివాడు కావాలి, కానీ తాను ఒక వర్గాన్ని కావాలని దేశము నుంచి వేరు చేసేలా మాట్లాడటం బాధాకరం అన్నారు. నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగిపోతున్న, ప్రధాని నిమ్మకు నీరు ఎత్తినట్లుగా చూడటం దోపిడీదారులకు సహకరించడమేనని అన్నారు. రైతుల మద్దతు ధరకు చట్టం చేయకుండా పెట్టు బడిదారులకు అండగా నిలుస్తున్నారని చెప్పారు. ఏటా 2 లక్షల ఉద్యోగాల కల్పనలో విఫలం అవ్వడం తో పాటు ,మహిళలపై జరుగుతున్న ఆకృఎత్యాలను నిరోధించడంలో విఫలం చెందాడని అన్నారు. ఎల క్ట్రోలర్ బాండ్ల ద్వారా 8 వేల కోట్ల అవి నీతికి పాల్పడి, ఈ డి ,సి బి ఐ ,గవర్నర్ వ్యవస్థలను తన చెప్పు చేతుల్లో పెట్టుకొని ఆడిస్తున్నాడని ధ్వజ మెత్తారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వేసి రాహుల్ ని ప్రధానిగా చేయాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ ,బిజెపి లకు సిద్ధాంతమే లేదని తెలిపారు. ఈ రెండు పార్టీలతో పాటు ఎంఐఎం ను కూడా ఓడించాలని ఓటర్లకు పిలువునిచ్చారు. ఈ కార్య క్రమంలో ఓటు నీడ్ గ్యారెంటీ సంస్థ అధ్యక్షులు సోగర బేగం, లోక్సత్తా రాష్ట్ర అధ్యక్షులు మన్నారం నాగరాజు, ఏఐఎం ఆర్పిఎస్ అధ్యక్షులు డాక్టర్ ఇస్లా ముద్దీన్, హైకోర్టు జేఏసీ నాయకులు రాజేష్, అద్వ కేట్ జేసి వర్కింగ్ ప్రెసిడెంట్ వేద ప్రకాష్ యాదవ్, ఆర్ ఎస్ పి రాష్ట్ర కార్యదర్శి జానకి రాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిష్ఠాత్మక 2024 మెట్ గాలాలో ఆకర్షణీయంగా మెరిసిన సుధా రెడ్డి

హైదరాబాద్, మేజర్ న్యూస్: హైదరాబాద్‌కు చెందిన ప్రఖ్యాత పరోపకారి, వ్యాపారవేత్త సుధా రెడ్డి, మే 6న మెట్రోపాలిటన్ మ్యూజియం ఆఫ్ ఆర్ట్‌లో నిర్వహించిన ప్రతిష్టాత్మక 2024 మెట్ గాలాలో ఆకర్షణీయంగా కనిపించారు. 'స్లీపింగ్ బ్యూటీస్: రీవాకనింగ్ ఫ్యాషన్' అనే థీమ్‌ను ఆలింగనం చేసుకుంటూ, ఆమె రెడ్ కార్పెట్ సమిష్టి 2021లో ఆమె అద్భుతంగా అరంగేట్రం చేసిన తర్వాత థీమ్, 'గార్డెన్ ఆఫ్ టైమ్' డ్రెస్ కోడ్‌పై ఆమెకున్న లోతైన అవగాహనకు నిజమైన ప్రతిబింబం. కోటూరియర్ తరుణ్ తహిలియాని అటెలియర్ నుండి కస్టమ్ క్రియేషన్‌తో, ఫరా ఖాన్ అలీ నుండి అద్భుతమైన ఆభరణాలతో అనుబంధంగా, సుధా రెడ్డి రెడ్ కార్పెట్ మూమెంట్‌ను అందించారు, అది అవాంట్-గార్డ్ ఫ్లెయిర్‌తో సజావుగా కలగలిసిపోయింది. సమయం యొక్క నశ్వరమైన సారాన్ని సంగ్రహించడం, ఏకవర్ణ సమిష్టి కేవలం కోచర్ కాదు; ఇది ఫ్యాషన్ ద్వారా కథలు, ప్రతీకవాదంలో మాస్టర్ క్లాస్. ఇది భారతదేశం యొక్క కళాత్మక పునరుజ్జీవనానికి ఒక రూపకం వలె పనిచేసింది, దేశం యొక్క ప్రస్తుత సృఎజనాత్మక, సాంస్కృఎతిక విజృఎంభణను ప్రతిబింబిస్తుంది. భారతీయ హస్తకళ, రూపకల్పన యొక్క అందం, లోతును ప్రదర్శిస్తుంది. 4500-మనుషుల గంటల వ్యవధిలో 80 మంది కళాకారులచే చేతితో తయారు చేయబడిన, ఐవరీ సిల్క్ గౌను సహకారానికి నిజమైన నిదర్శనం. చేతితో కప్పబడిన బాడీలో సుధ ఒక సున్నితమైన గులాబీని పట్టుకున్న చిన్న స్వీయ-చిత్రాన్ని కలిగి ఉంది, పునరుత్పత్తి, రూపాంతరం యొక్క థీమ్‌లను సూచిస్తూ, ఎంబ్రాయిడరీ టల్లే ప్యానెళ్లతో తయారు చేయబడిన భారీ కేప్, లేడీ గాగా, మడోన్నా కోసం ఉపకరణాలను రూపొందించడంలో ప్రసిద్ధి చెందిన మియోడ్రాగ్ గుబెరినిక్ రూపొందించిన చేతితో రూపొందించిన మదర్-ఆఫ్-పెర్ల్ పువ్వులు మరియు క్రిస్టల్ షోల్డర్ యాక్సెసరీకి ఆకృఎతి మూలకాన్ని జోడించింది.



## సమస్యల శాశ్వత పరిష్కారం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

### కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :హస్తినాపురం డివిజన్ రోషన్ దౌలాలో శాశ్వత పరిష్కారం కోసం కృఎషి చేస్తున్నట్లు స్థానిక కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ తెలిపారు. మంగళవారం మల్కాజ్గిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలువు కోసం రోషన్ దౌలా, విజయ దుర్గ కాలనీ ,వివేకానంద నగర్, సూర్య టౌన్షిప్ లలో నాయకులు కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోషన్ దౌలవాసులు అనేక సంవత్సరాలుగా సమస్యలను ఎదుర్కొంటూ జీవనం సాగిస్తున్నారని వారికి శాశ్వత పరిష్కారం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృఎష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పన కృఎషి చేస్తున్నట్లు తెలిపారు .చెయ్యి గుర్తుకు ఓటు వేసి పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు దేంది శశిధర్ రెడ్డి, దేరంగుల కృఎష్ణ, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మమత మల్లేష్, కంచి విష్ణు, దర్గా శీను ,రాజు గౌడ్ ,సతీష్ గౌడ్ మేడి మహేష్ ,పోగుల నరసింహ ,మంద బలరాం, జాకీర్ ,కార్తీక్ నాయక్, రఘునాయక్ తో పాటు కాలనీవాసులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ మద్దతు కోరిన తీన్మార్ మల్లన్న

### గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న పోటీ



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; త్వరలో జరగబోయే గ్రాడ్యుయేట్ ఎంఎల్సి ఎన్నికల్లో తమకు మద్దతు ఇవ్వాలని కోరుతూ తీన్మార్ మల్లన్న రాష్ట్ర బీసీ నాయకులు వి.చిన్నశ్రీశైలం యాదవ్ ని, యూత్ ఐకాన్, జుబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎంఎల్ఎ వి.నవీన్ యాదవ్ ని కలిసి మద్దతు కోరారు. చిన్న శ్రీశైలం యాదవ్, నవీన్ యాదవ్ పిలువు తో రాష్ట్రవ్యాప్తంగా యువత లో స్పందన వస్తుందన్న ఆశాభావం తీన్మార్ మలన్న వ్యక్తం చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి

### కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, స్థానికంగా నెలకొన్న ప్రతి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు శాయశక్తులా కృఎషి చేస్తానని కొలన్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 13వ డివిజన్ లోని ఇందిరమ్మ కాలనీకి చెందిన మల్లేష్, సురేందర్, మధు వారి సమస్యని చెప్పుకోవడానికి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస రెడ్డిని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. వారి సమస్యని విన్న కే.ఎస్.ఆర్ సానుకూలంగా స్పందించి, త్వరలోనే పరిష్కరిస్తామన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపినట్టే..

# కేంద్రంలో బిజెపిని గద్దె దించాలి

### కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి అభిమానించి, అహంకారపూరితమైన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించి, ప్రజా ప్రభుత్వమైన కాంగ్రెస్ పార్టీకి ఏ విధంగా అయితే పట్టం కట్టారో... అదేవిధంగా ఈ పార్లమెంటు ఎన్నికల్లో కూడా బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపి కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. మంగళవారం ఇండియా కూటమి మల్కాజ్గిరి అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, తెలంగాణ జన సమితి పార్టీలు సంయుక్తంగా నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇంఛార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి, టిపిసిసి జనరల్ సెక్రెటరీ నర్సారెడ్డి భూపతి రెడ్డిలతో కలిసి మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని, ఇండియా కూటమి అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డికి సిపిఐ, సిపిఎం, టిజెఎస్ పార్టీల మద్దతును స్వాగతించారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ బీజేపీ మళ్ళీ అధికారంలోకి వస్తే బడుగు బలహీన వర్గాల రిజర్వేషన్లు రద్దు అవుతాయని అన్నారు. పదేళ్లపాటు కేసీఆర్ దుర్మార్గాలను, అరాచకాలను ఎండగట్టి ప్రజల తరవున పోరాటం చేస్తే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాడని, ప్రజల కష్టాలు తెల్సిన నాయకుడు రేవంత్ రెడ్డి అని అన్నారు. పదేళ్ల పాటు నరేంద్ర మోడీ ప్రజల్లో చెవుల్లో పువ్వు పెట్టాడని, పదేళ్లలో తెలంగాణకు ఒక్క కేంద్ర ప్రభుత్వ సంస్థ ఇవ్వలేదని, కాంగ్రెస్ అధికారంలో ఉన్నపుడు హెచ్. ఎం.టి, హెచ్.ఏ. ఎల్, ప్రాగా టూల్స్, ఇక్రిశాట్ వంటి అనేక కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఏర్పాటు చేసిందనీ అన్నారు. నరేంద్ర మోడీ ఇస్తానన్న రెండు కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని అన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన వంద రోజుల్లోనే ముప్పై వేలకు పైగా ఉద్యోగ నియామకాలు చేపట్టారని అన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ లకు రేవంత్ రెడ్డిని ప్రశ్నించే హక్కు లేదని, తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు. కెసిఆర్ ను ఇంటికి పంపించినట్టే మోడీని కూడా ఇంటికి పంపుతారని ఆయన అన్నారు. ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో సునీత మహేందర్ రెడ్డి హస్త గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, టీజెఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీతోనే దేశానికి మేలు

### రంగారెడ్డి బిజెపి అర్బన్ కార్యదర్శి చెన్నమనేని స్రవంతి



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీతోనే దేశానికి, దేశ ప్రజలకు మేలు జరుగుతుందని రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి కార్యదర్శి చెన్నమనేని స్రవంతి అన్నారు పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శేరి లింగంపల్లి నియోజకవర్గం లోని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్నర్ మీటింగ్ ముఖ్య అతిథిగా హాజరైన ప్రసంగించారు. భారతీయ జనతా పార్టీ నేతృాఎత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం నడువుతున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో రాష్ట్రానికి లక్షలాది కోట్ల రూపాయల నిధులు అందజేశారన్నారు. మోడీ అధికారంలోకి వచ్చాక మహిళా సంక్షేమానికి ప్రత్యేకించి పెద్దపీట వేశారన్నారు బేటి బచావో, బేటి బచావో నిరుపేదలకు ముద్ర లోన్స్ అందజేసి వారి ఆర్థిక సౌలభ్యానికి కృాఎషి చేశారన్నారు. కరోనా కష్టకాలంలో ఉచితంగా వ్యాక్సిన్లు వేయించి దేశ ప్రజలను ఆదుకున్న ఘనత మోడీదే అన్నారు, దేశంలో కోట్లాదిమంది నిరుపేదలకు ఉచితంగా రేషన్ అందిస్తున్న ఘనత ఎన్డీఏ ప్రభుత్వం అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి మంచికి మారుపేరు మంచిని ఆస్వాదించే మంచితనం పరుల మేలు కోరే అజాతశత్రువు అని ఈ సందర్భంగా కొనియాడారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి లాంటి మచ్చలేని నాయకునికి భారతీయ జనతా పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా నియమించడం అభినందించదగ్గ పరిణామన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం ల భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ బిజెపి డివిజన్ అధ్యక్షుడు నర్సింగరావు, మనోజ్, గోపాలరావు, శ్రీహరి, రాజు, వేణు, భాస్కర్ రెడ్డి, భాస్కర్ గౌడ్, లక్ష్మణ్, మహిళా నాయకురాలు మాధవి జయశ్రీ మమత తదితరులు పాల్గొన్నారు.

## పట్నం సునీత మహేందర్‌రెడ్డిని గెలిపించాలి : డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః కాంగ్రెస్ పార్టీ మల్కాజ్‌గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డిని గెలిపించాలని జవహర్‌నగర్ మున్సిపల్ కార్పో రేషన్ డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ అన్నారు. లోకసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఆయన కార్పొరేషన్‌లోని వివిధ డివిజన్‌లలో ఇంటిటటి ప్రచారం నిర్వహించారు. మేయర్ దొంతగాని శాంతి కోటేష్‌గౌడ్, కార్పోరేటర్లతో కలిసి ప్రజల వద్దకు తిరుగుతూ చెయ్యి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వంతో పేదబడుగు, బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వం గ్యారంటీలను అమలు చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వమని గుర్తుచేశారు. సోనియమ్మ బలపరిచిన అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రె డ్డి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, భారీ మేజార్టీతో గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో కార్పోరేటర్లు పానుగంటి బాబు, ఎల్ల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు శ్రీమాన్ రంగా, వసంత, బారతి, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మీర్పేట్ హెచ్ బీ డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ కాలనీ, మీర్పేట్ లక్ష్మీనగర్ లో మంగళవారం కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి, పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాగర్ రహదారి ఫుట్‌పాత్‌పై ప్రజలకు ఇబ్బందిగా మారిన షెడ్‌లను శాశ్వతంగా తొలగించాలి

- షెడ్‌ల వద్ద జరిగిన గొడవలో హత్యాయత్నం హేయమైన చర్య
- సాగర్ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపిన కార్పొరేటర్ లచ్చిరెడ్డి, సామ రంగారెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాగర్ ప్రధాన రహదారి ఫుట్ పాత్‌పై అక్రమంగా నిర్మించిన షెడ్‌ల మూలంగా ప్రజలకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాటిని శాశ్వతంగా తొలగించాలని కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి డిమాండ్ చేశారు. రహదారి పక్కనే ఫుట్ పాత్‌లపై ఏర్పాటు చేసిన షెడ్‌ల మూలంగా ప్రమాదాలతో పాటు శాంతి బద్రతలకు విఘాతం కలుగుతుందని అక్కడ షెడ్‌లు ఏర్పాటు చేసుకున్న రోహింగ్యా ముస్లింలు ఒక వ్యక్తిని హత్య చేయడానికి ప్రయత్నించడం హేయమైన చర్య అన్నారు. ఇటీవల రెండు రోజుల క్రితం షెడ్ వద్ద జరిగిన గొడవలో షెడ్‌ల నిర్వాహకులు అయిన రోహింగ్యా ముస్లింలు ఎస్‌టి వర్గానికి చెందిన వ్యక్తిపై హత్య యత్నానికి పాల్పడడం మూలంగా ఒక నిండు ప్రాణం నేడు చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడని ఈ సందర్భంగా కార్పొరేటర్ లచ్చిరెడ్డి గుర్తు చేశారు. సంబందిత అధికారులు తక్షణమే స్పందించి షెడ్‌లను శాశ్వతంగా తొలగించాలంటు సాగర్ రహదారిపై కార్పొరేటర్ లచ్చిరెడ్డి, సామ రంగారెడ్డిలు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ లచ్చిరెడ్డి మాట్లాడుతూ జిహెచ్‌ఎమ్‌సి ఎఎమ్‌హెచ్‌ఒ లావణ్య నిర్లక్ష్యం మూలంగా నేడు ఒక నిండు ప్రాణం బిలి తీసుకునే సంఘటన షెడ్‌ల వద్ద చోటు చేసుకుందన్నారు. పండ్లు షెడ్లను తొలగించాలని పలుమార్లు చెప్పినా జిహెచ్‌ఎమ్‌సి అధికారులు పట్టించుకోలేదని అక్రమంగా నిర్మించిన పండ్ల షెడ్ల కారణంగా దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నాయన్నారు. హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తి పై వెంటనే న్యాయపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని, అక్కడి షెడ్లను తొలగించాలని డిమాండ్ చేశారు. సామ రంగారెడ్డి మాట్లాడుతూ బాదితునికి సరైన వైద్య సేవలు అందించాలని, బాదిత కుటుంబానికి 5 లక్షల ఎక్స్‌గ్రేసియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

సూర్య
సబ్-ఎడిటర్స్ కావలెను
'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు
సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెం.
9494662279
మేనేజర్ - హెచ్ఆర్
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# అయ్యో....! పాపం..... హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్-బి.ఆర్.ఎస్. పార్టీల అభ్యర్థులు

● ఇతర నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న ఆయా పార్టీల అగ్రనేతలు-రాష్ట్ర మంత్రులు ● హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోమాత్రం అందుకు భిన్నమైన వాతావరణం. ● ఓవైపు హైదరాబాద్ పాత బస్తీలో మజ్లీస్-బి.జె.పి. పార్టీల అభ్యర్థులు పోటాపోటీగా ఏన్నికల ప్రచారం ● మరోవైపు మొక్కుబడిగా ఏన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్-బి.ఆర్.ఎస్. పార్టీల అభ్యర్థులు ● ఇరు పార్టీల అభ్యర్థులు అధికంగా మైనార్టీయేతరులు నివసించే బస్తీల్లోనే ఎన్నికల ప్రచారం





సిటీబ్యూరో,మేజర్న్యూస్ః హైదరాబాద్ నగరానికి సుమారు నాలుగు వందలకుపైగా ఘనమైన చరిత్రగల హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం సీటు గెలుపు విషయంపై దేశ వ్యాప్తంగా ప్రజలు,వివిధ పార్టీల నేతలుసైతం ఎంతో ఆసక్తిగా తిలకిస్తుంటారు. ఈ నియోజకవర్గంమీద అంతా ఆసక్తి ఏందుకు వచ్చిందంటారా.... ఇక్కడి నియోజకవర్గంలో ప్రతిసారి జరిగే ఏన్నికల్లో కేవలం మజ్లీస్-బి.జె.పి. పార్టీలమధ్యే అధికంగా పోటీ ఉంటుంది. బి.జె.పి. పార్టీ తరపున ఏన్నికల్లో పోటీచేసిన అభ్యర్థులు ఓట్ల లేక్కింపులోమాత్రం ఒకసారి ఘోరంగా,మరోసారి కాస్త ఘోరంగా మజ్లీస్ పార్టీ అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీ చేతిలో ఓటమి పాలవుతున్నారు. ప్రతి సారి జరిగే ఏన్నికల్లో మజ్లీస్ పార్టీ అభ్యర్థి ఏన్నికల్లో మతాన్ని ప్రజల్లో నూరిపోయడం,పోలింగ్ కేంద్రాల్లో దొంగ ఓట్లను వేయించి,ఏన్నికల్లో మజ్లీస్ పార్టీ అభ్యర్థి భారీ మెజారిటీతో గెలుస్తున్నారంటూ బి.జె.పి. పార్టీతోపాటు ఇతర పార్టీల అభ్యర్థులు ప్రతిసారి బహిరంగంగా విమర్శిస్తుంటారు. వాస్తవానికి ఈ నియోజకవర్గంపై గత నాలుగు దశాబ్దాలుగా మజ్లీస్ పార్టీ ఏన్నికల్లో ఘన విజయంను సాధిస్తుంది. గతంలో మజ్లీస్ పార్టీ అధినేత స్వర్గీయ సలాఉద్దీన్ ఓవైసీ,ఆ తర్వాత ఆయన కుమారుడు అసదుద్దీన్ ఓవైసీ ఇప్పటివరకు నాలుగు సార్లు ఇదే నియోజకవర్గంనుంచి భారీ మెజారిటీతో ఏం.పి.గా గెలుపొందుతున్నారు. తిరిగి ఇదే నియోజకవర్గంనుంచి ముచ్చటగా ఐదోసారి ఏం.పి.గా గెలిచేందుకు తమవంతు పావులు కదుపుతున్నారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం ఇదే నియోజకవర్గంనుంచి కాంగ్రెస్ పార్టీ తరపున ఏన్నికల్లో పోటీ చేస్తున్న మహ్మద్ వలీఉల్లా సమీర్,బి.ఆర్.ఎస్. పార్టీనుంచి పోటీ చేస్తున్న గడ్డం శ్రీనివాస్ యాదవ్లు,తమ నామినేషన్లు వేసినప్పటినుంచి ఒకే ఒక్కరుగా నియోజకవర్గంలో ఏన్నికల ప్రచారం నిర్వహిస్తు ఓటర్లను కలుస్తున్నారు. తమను గెలిపిస్తే, తమ పార్టీ పాతబస్తీని ఎంతో అభివృద్ధి చేస్తుందంటూ ప్రజలకు వివరిస్తున్నారు. ఇద్దరు పార్టీల అభ్యర్థుల ఏన్నికల ప్రచారం బాగానే ఉన్నప్పటికి,వీరికి మద్దతుగా అటు కాంగ్రెస్ పార్టీ తరపునుంచి ఏ ఒక్క రాష్ట్ర మంత్రులుగాని,ఏమ్మెల్యేలు,ఎం.పి.లు వచ్చి ఏన్నికల ప్రచారం నిర్వహించలేదు. అదేవిధంగా బి.ఆర్.ఎస్. పార్టీ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్కు మద్ధతుగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.ఆర్.గాని, మాజీ మంత్రి హరీష్రావుగాని, ఇతర ఏమ్మెల్యేలుగాని ఈ నియోజక వర్గంకు వచ్చి ఏన్నికల ప్రచా రం నిర్వహించలేదనే విమ ర్శలు స్థానికంగా గుప్పుమం టున్నాయి. అదే సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో అయితే అక్కడి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తరపున స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి,రాష్ట్ర మ ంత్రులు విచ్చేసి,ఏన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. అదేవిధంగా బి.ఆర్.ఎస్. పార్టీ తరపున ఏకంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏన్నికల ప్రచారం నిర్వహిస్తూ ప్రజలకు తమ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే, ఏలాంటి అభివృద్ధి పనులు,ప్రజల కష్టాలను తీర్చుతారో కుండబద్దలుకొట్టినట్లు వివరిస్తు న్నారు. అదే హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం విషయం లోమాత్రం పూర్తిగా ఈ ఇద్దరు పార్టీల అభ్య ర్థులకు మద్ధతుగా ఏన్నికల ప్రచారంను నిర్వహించడంలో పూర్తిగా సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నారంటూ స్థానిక ప్రజలేగాక, సొంత పార్టీ క్యాడర్వారే ఒకరినొకరు విమర్శించు కుంటున్నారు. ఈ రెండు పార్టీల పెద్దలు ఈ నియోజకవర్గంనుంచి పార్టీ అభ్యర్థులుగా ఏందుకు ఏన్నికల బరిలో దించినట్లు,ఈ ఇద్దరు అభ్యర్థులు నియోజకవర్గంలోని అన్ని వర్గాల బస్తీల్లోకివెళ్ళి ఏన్నికల ప్రచారాన్ని ఏందుకు నిర్వహించడంలేదనే సందేహాలు పాత బస్తీలో గత కొన్ని దశాబ్దాలుగా స్థానికుల్లో నెలకుంటున్నాయి. వాస్తవానికి ఈ నియోజకవర్గం విషయంలోకివస్తే,మజ్లీస్ పార్టీ అధినేతయే, హిందూవుల ఓట్లను చీల్చి,ఏన్నికల్లో భారీ మెజారిటీతో గెలిచేందుకు తగిన వీలు కలుగుతున్నాయని,మైనార్టీయేతరుల బస్తీలనుంచి తీవ్ర విమర్శలు వినవస్తున్నాయి. ఇదిలా ఉండగా మజ్లీస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీకి,తమ బస్తీ సమస్య గురించి విన్నవిస్తే, వెంటనే ఆయన స్పందించి సంబంధిత ఉన్నతాధికారులకు నేరుగా ఫోన్చేసి, తమ బస్తీ సమస్యను తీర్చితున్నారని మరికొందరు మైనార్టీయేతర ప్రజలు చెబుతున్నారు.




**పాతబస్తీలో కత్తులు నూరుతున్నా బి.జె.పి. అభ్యర్థి కె. మాధవి లత.....**

ఈసారి హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి జరిగే ఏన్నికలు చాలా హాట్ఫుల్గా మారింది. పాత బస్తీతోపాటు రాష్ట్ర మంతటా హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఏన్నికల ప్రచారంపైనే అధిక దృష్టిని కేంద్రీకరించడమేగాక, చివరికి ఏన్నికల్లో ఏవరు గెలుస్తారో, బెట్టింగ్లకు దిగుతున్నట్లు పుకార్లు పుడుతున్నాయి. . ఈసారి ఇదే నియోజకవర్గంనుంచి బి.జె.పి. పార్టీ తరపున కె.మాధవి లత ఏన్నికల బరిలో దిగి,పాత బస్తీల్లోని హిందూవుల బస్తీల్లో అధికంగా పర్యటించి, ఏన్నికల ప్రచారం నిర్వహించి,స్థానికులనుకల్సి వారి ఆదరణను చూరగొంటున్నారు. కె. మాధవి లతకు మద్ధతుగా ఏకంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాసైతంవచ్చి,పాత బస్తీలో ఏన్నికల రోడ్ షోను నిర్వహించడంతో తీవ్ర చర్చానీయాంశంగా మారింది. ఈసారి పాత బస్తీలో మజ్లీస్ పార్టీని ఓడించి, బి.జె.పి. జెండాను ఏగురవేస్తాన ంటూ మాధవి లత ఆవేశంతో ప్రసంగాలు చేస్తూ,పాత బస్తీ ప్రజలను ఎంతో ఆకట్టుకుంటున్నారు. అయితే సొంత పార్టీలోనే కొంత మంది బి.జె.పి. నేతలు ఆమె వ్యవహారిస్తున్న తీరుపట్ల ఆలక వహించినట్లు తెలిసింది. మాధవిలత కిందిస్థాయి పార్టీ క్యాడర్ను సరిగ్గా పట్టించుకోవడంలేదనే విమర్శలు పార్టీ వర్గాలనుంచి వినవస్తున్నాయి. ప్రస్తుత పాత బస్తీలో ఏన్నికల ప్రచారం ఏలా ఉందంటే,మజ్లీస్-బి.జె.పి. పార్టీల మధ్య ఢీ.... అంటే ఢీ .... అనే విధంగా తయారయింది. ఈసారి తాను పక్కాగా మజ్లీస్ పార్టీని ఓడిస్తానంటూ మాధవిలత ప్రజలముందు శపథంచేస్తూ ఆవేశంగా ప్రసంగిస్తున్నారు. గతంలో మజ్లీస్ పార్టీ పోలింగ్ కేంద్రాల్లో దొంగ ఓట్లు వేయించి, ఏన్నికల్లో గెలుస్తుందని,ఈసారి ఆలాంటి పరిస్థితులకు అడ్డుకట్ట వేసేందుకుగాను, కె. మాధవి లత ప్రత్యేకంగా కేంద్ర ఏన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి,పాత బస్తీలో ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రశాంత వాతావరణంలో ఏన్నికలు జరిగేలా ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తున్నారు. మొత్తానికి పాత బస్తీల్లో బి.జె.పి.,మజ్లీస్ పార్టీల ఏన్నికల ప్రచారం నువ్వా... నేనా.... అనే విధంగా కత్తులు నూరుతున్నట్లుగా మారింది. అయితే ఏన్నికల ప్రచార ఘట్టం ముగింపుకు మరో మూడు రోజులే మిగిలింది. మే,13వ తేదిన జరిగే లోక్సభ ఏన్నికల్లో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంనుంచి, పాత బస్తీ ప్రజలు ఏ పార్టీకి పట్టం కడతారో,జూన్,4వ తేదిన తేటతెల్లం అవుతుంది. అంతవరకు పాతబస్తీవాసులందరు ఏదురుచూడవల్సిందే.



## కారు గుర్తుకు ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి




దుండిగల్ మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గరపడుతుండటంతో రాజకీయ పార్టీల నేతలు ప్రచారంలో దూకుడు పెంచారు. తమ నియోజకవర్గంలో గడపగడపకు వెళ్తూ.. తమ పార్టీ చేసిన మంచి పనులను వివరిస్తూ, ఓటేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఇందులో భాగంగానే.. బీఆర్ఎస్ పార్టీ ప్రచారంలో జోరు కొనసాగిస్తున్నారు. బీఆర్ఎస్ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా మంగళవారం 128 చింతల్ డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఐడిపిఎల్ లోని వైఎంఎస్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ గత నాలుగు నెలల కాంగ్రెస్, బీజేపీ పాలనలో జరిగిన అభివృాఎద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు తెలియ జేసి బిఆర్ఎస్ అభ్యర్థులు గెలిస్తే జరిగే అభివృాఎద్ధిని గత పదేళ్ల పాలనను తెలియజే యాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు మహమ్మద్ రఫీ, మహిళా నాయకురాలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బేగంబజార్ డివిజన్లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన బి.ఆర్.ఎస్.హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గ డ్డం శ్రీనివాస్ యాదవ్



అబిడ్స్ జోన్ ఇన్ఛార్జ్,మేజర్న్యూస్ః బి.ఆర్.ఎస్.హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ మంగళవారం గోషామహల్ నియోజకవర్గం బేగంబజార్ డివిజన్లోని సిద్దిఅంబర్బజార్,మహేశ్వరి భవన్,బర్తన్బజార్,మచ్చిపురా,భగవాన్ గంజ్,బేగంబజార్ క్షత్రీ,దేవినగర్ తదితర బస్తీల్లో పార్టీ నేతలతోకల్సి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలనుకల్సి,బేగంబజార్లోగల వ్యాపారులు ఏదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలంటే తమ పార్టీ గుర్తు అయిన కారు గుర్తుకే ఓటువేసి తనను గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నాంపల్లి నియోజకవర్గంలో ఎన్నికల ప్రచార పాదయాత్ర ర్యాలీలో పాల్గొన్న బి.ఆర్.ఎస్.సికింద్రాబాద్ అభ్యర్థి టి. పద్మారావు గౌడ్




సిటీబ్యూరో,మేజర్న్యూస్ః బి.ఆర్.ఎస్. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి టి. పద్మారావు గౌడ్ మంగళవారం నాంపల్లి నియోజకవర్గంలోని ఆసిఫ్నగర్ డివిజన్లో ఏన్నికల ప్రచారం, పాద యాత్ర నిర్వహించి, భారీ ర్యాలీలో పాల్గొన్నారు. బి.ఆర్.ఎస్. నాంపల్లి నియోజకవర్గం ఇన్ఛార్జ్ సిహెచ్.ఆనంద్కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీ కార్యక్రమంలో ఏమ్మెల్సీ ఎం.ఎస్.ప్రభాకర్రావు తదితరులు పార్టీ సీనియర్ నేతలు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టి. పద్మారావు గౌడ్ ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతూ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకే తమ విలువైన ఓటును వేయాలని ఆయన స్థానిక ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం ఇన్ఛార్జ్ సిహెచ్. ఆనంద్కుమార్ గౌడ్ ప్రత్యేకంగా పార్టీ ఎం.పి. అభ్యర్థిటి. పద్మారావు గౌడ్ను,ఏమ్మెల్సీ ఎం.ఎస్.ప్రభాకర్రావులను ప్రత్యేకంగా సత్కరించారు.

## శ్రీమద్విరాట్ వీర బ్రహ్మేంద్ర స్వామి వారి ఆరాధన ఉత్సవ : అడ్‌హక్ కమిటి చైర్మన్‌గా కౌలె జగన్నాథం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃశ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి వారి ఆరాధన ఉత్సవ అడ్‌హక్ కమిటి చైర్మన్‌గా అఖిల భారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు కౌలె జగన్నాదం ఎన్నికయ్యారు. మంగళవారం బిసి సిధికారత భవనంలో ఏర్పాటు సమావేశంలో శ్రీ మద్విరాట్ వీర బ్రహ్మేంద్ర స్వామి వారి ఆరాధన ఉత్సవాన్ని ఈనెల 17వ తేదీన ఉప్పల్ బగాయత్‌లోని విశ్వకర్మ ఆత్మ గౌరవ భవన ప్రాంగణంలో నిర్వహించాలని కమిటి సభ్యులు నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి విశ్వకర్మ, విశ్వబ్రాహ్మణుల వివిధ సంఘ నాయకుల సలహాలు సూచనలు కూడా తీసుకోవాలని వారిని కూడా కమిటీలో బాధ్యులను చేయాలని తీర్మాణించారు. ఈ నెల 5వ తేదీన ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశానికి కొనసాగింపుగా మంగళవారం జరిగిన సమావేశానికి విచ్చేసిన విశ్వకర్మలు శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి వారి ఆరాధన ఉత్సవ అడ్‌హాక్ కమిటి చైర్మన్‌గా కౌలె జగన్నాదం ను ఎన్నుకున్నారు. తుది కమిటిని ఆదివారం ఈనెల 12వ తేదీన ఎన్నుకోవడం జరుగుతుందని సమావేశంలో పాల్గొన్న సభ్యులు తెలిపారు. సమావేశంలో విశ్వకర్మ సభ్యులు మునిగంటి బ్రహ్మచారి, కమ్మరి మహేష్, కాసోజు శ్రీనివాసాచారి, చేరాల జలంధరాచారి, కనపర్తి లక్ష్మయ్య, బసవోజు విద్యానందచారి, మడుపోజు లక్ష్మినారాయణచారి, బొడ్డుపల్లి మాధవ్‌చారి, ఇందిరాల అశ్విని, కౌలె అభిషేక్, సుంకోజు లింగాచారి, తల్లోజు చెన్నయ్యాచారి, ఆవంచ మురళి, శ్రీపాద నరేష్‌చారి, వడ్ల అరుణ, మోహన్‌కుమార్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

## జలమండలి ఉద్యోగులకు జాగృతి అభ్యుదయ సంఘం, వనస్థలిపురం భక్త సమాజం వారు ఔషదీయ మజ్జిగ, మిల్లెట్ మిఠాయిలు పంపిణీ

### జాగృతి సేవలను కొనియాడిన వక్తలు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃజలమండలి ఉద్యోగులకు వేసవి తాపం నుంచి కొంత ఉపశమనం కల్గించడం కోసం జాగృతి అభ్యుదయ సంఘం, వనస్థలిపురం భక్త సమాజం వారు సోమవారం సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీలోని గ్రీన్ ట్యాంక్ కార్యాలయం వేదికగా ఔషదీయ గుణాలతో కూడిన చ ల్లటి మజ్జిగను, మిల్లెట్ మిఠాయిలను పంపిణీ చేశారు. శ్రీ మతి ఆమంచి విజయలక్ష్మి సహకారతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జలమండలి డిజియం రాజగోపాల్, తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంఘం నాయకులు మంగపతిరావులు విచ్చేశారు. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ మండు వేసవిలో అలుపెరగక పని చేస్తున్న తమ శాఖ సిబ్బందిని గుర్తించి మజ్జిగ, మిఠాయిలు పంపిణీ చేసినందుకు నిర్వామకులు కృతజ్ఞతలు తెలిపారు. ఎండాకాలం నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బంది కలుగకూడదనే ఉద్దేశ్యంతో తమ సిబ్బంది 23 గంటలు పని చేస్తున్నారని, లీకేజీల ద్వారా నీరు వృధాకాకూడదనే ఉద్దేశ్యంతో ఏవైనా ఫిర్యాదులు వచ్చినా వాటిని వెంటనే మరమ్మతులు చేస్తున్నామని తెలిపారు. ఆమంచి విజయలక్ష్మి మాట్లాడుతూ ఒక్క సారి వాడి పారేసే ప్లాస్టిక్ కవర్లు, వస్తువులు విచ్చలవిడిగా వాడి పారేస్తున్న కారణంగా భూమిలోకి నీరు ఇంకడం లేదని, తద్వారా భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని, భూతాపం పెరుగుతుందని, ప్రత్యామ్నాయ



ఉత్పత్తులను అందుబాటులోకి తెస్తున్న జాగృతి బృందం అభినందనీ యుల న్నారు. భావన శ్రీనివాస్ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జలమండలి బిఎన్‌రెడ్డినగర్, ఎన్.జి.ఓస్‌కాలనీ, వనస్థలిపురం, కమలానగర్, ఆటోనగర్ సెక్షన్ల మేనేజర్‌లు కుమారి సిరివెన్నెల, భవ్య, సాయి శ్రీనివాస్, కుమారి వాహిని, రాజు, వర్క్ ఇన్స్‌పెక్టర్ లు రవీందర్ నాయక్, బంకట్ లాల్, రామారావు సిబ్బందితో పాటు వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సిహెచ్.వి.ఆర్.కె మూర్తి, నంబూరు తాతయ్య, అరుణ్, సీతారామశర్మ, లక్ష్మణరావు, బుగ్గయ్య, కళ్యాణ్, వెంకటేష్, చంద్రశేఖర్ తదితరులుల పాల్గొన్నారు.

## కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్స్‌లో ఆధునిక టెక్నాలజీతో కూడిన ఆస్తమా నిర్ధారణ పరికరాల ప్రారంభం

### చిన్నపిల్లలు,లంగ్ కెపాసిటి తక్కువ ఉన్నవారిలో కూడా ఈ పరీక్ష చేయవచ్చు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి,: వరల్డ్ ఆస్తమా డే సందర్భంగా ప్రతి ఒక్కరు ఆస్తమాను అదుపులో ఉంచుకోవాలని, ప్రపంచ వ్యాప్తంగా 26 కోట్ల మంది ఆస్తమాతో బాధపడుతుంటే, మన దేశంలో 3.4 కోట్ల మంది ఆస్తమాతో బాధపడుతున్నట్లు గణాంకాలు చెప్తున్నాయి. అస్తమాను స్పైరోమె (వీఎఫ్టి) పరీక్ష ద్వారా నిర్ధారిస్తారు. ఈ పరీక్ష చిన్నపిల్లల్లో, లంగ్ కెపాసిటి తక్కువగా ఉన్నవారిలో చేయడానికి వీలుఅయ్యేది కాదు. ఆధునిక టెక్నాలజీ ఆధారంగా నూతనంగా అందుబాటు లోకి వచ్చిన ఎఫ్ఓటి (ఫోర్స్ ఆసిలేషన్ టెక్నాలజీ) పరికరం సాయంతో సౌండ్ వేవ్స్ను నోటి ద్వారా శ్వాస నాళాల్లోకి పంపడం, మరలా సౌండ్ వేవ్స్ రిటర్న్ అయ్యే సమయంలో సమోదయ్యే గ్రాఫ్ సాయంతో అస్తమాను నిర్ధిరిస్తారు. ఈ పరీక్షను చిన్నపిల్లలు, లంగ్ కెపాసిటి తక్కువ ఉన్నవారిలో కూడా సులబంగా నిర్వహించవచ్చు. మరొక అధునిక పరికరం ఫీనో (ప్రాక్షనల్ ఎక్సేల్డ్ నైట్రిక్ ఆక్సైడ్) ఈ పరికరం ద్వారా ఆస్తమా నియంత్రణ ఎంత ఉందో తెలుసుకోవచ్చు. దీంతో రోగికి అందిస్తున్న చికిత్సలో (ఇన్హెల్లర్స్)లో మార్పులు చేర్పులు చేసుకునేందుకు అవకావముంటుందని కిమ్స్ సన్షైన్ హాస్పిటల్స్ సీనియర్ ఫల్మోనాలజి స్టు డాక్టర్ లక్ష్మణ్బాబు, డాక్టర్ రఘునాథడ్డిలు తెలిపారు. వరల్డ్ ఆస్తమా డే సందర్భంగా బేగంపేటలోని కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్లో ఆధునిక టెక్నాలజీతో అందుబాటు లోకి వచ్చిన, ఎఫ్ఓటి, ఫీనో పరికరాలను మంగళవారం ప్రారంభించారు. వీటి ద్వారా ఆస్తమా నిర్ధారణ సులభకరమవడమే కాకుండా పిల్లలు ,వృాఎద్దులు, లంగ్ కెపాసిటి తక్కువ ఉన్న వారిని కూడా పరీక్షించేందుకు అవకాశముంటుందని తెలిపారు. ఆస్తమాకు ప్రధానంగా వాయు కాలుష్యం, వుప్పొడి, ఇండోర్ పొల్యూషన్, కంపెనీలు, సిమెంట్ ప్యాక్టరీలు, పేయింటర్గా పనిచేస్తున్న వారిలో ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. ఆస్తమాకు ఒక్కో వ్యక్తిని బట్టి, వారి లక్షణాలను బట్టి చికిత్స మారుతూ ఉంటుంది. ఆస్తమా దీర్ఘకాలిక వ్యాధి కాబట్టి పల్మోనాలజిస్టును సంప్రదించి సరైన మందులు వాడుతూ కంట్రోల్లో ఉంచుకోవడం చాలా ముఖ్యం అని డాక్టర్లు తెలియజేయడంతో పాటు రోగులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ సన్షైన్ హాస్పిటల్ పల్మోనాలజిస్టు డాక్టర్ శిరీష్కుమార్, డాక్టర్ శ్రీకాంత్ గౌడ్, డాక్టర్ స్వాతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అబిడ్స్ రోడ్డులో ఆటోమెటెడ్ కస్టమర్ ఓరియంట్ మిషన్ ఫర టైలరింగ్ ఫర్‌ఫెక్ట్ ఫిట్ ఫర్ మెన్ షోరూమ్ ప్రారంభం





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అబిడ్స్ జి.పుల్లారెడ్డి స్వీట్స్ లైన్‌లో అతి పెద్ద ఏథినిక్ వేర్ స్టోర్ ఫర్ మెన్ ఆదరన్ ఆన్‌వైల్స్ ఆటోమెటెడ్ కస్టమర్ ఓరియంట్ మిషన్ ఫర టైలరింగ్ ఫర్‌ఫెక్ట్ ఫిట్ ఫర్ మెన్ ఆదరణ షోరూమ్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఆదరన్ డైరెక్టర్ వంశీ,బిగ్ బాస్ ఫేమ్ నటులు రాజ్ ,అనిల్ రాథోడ్‌లు పాల్గొని ఆటోమెటెడ్ కస్టమర్ ఓరియంటేడ్ మిషిన్ ఫర్ టైలరింగ్ అండ్ వైడెస్ట్ రేంజ్ ఆఫ్ ఏథ్‌నిక్ కలెక్షన్ ఫర్ మెన్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ వేడుకలకు పలువురు ప్రముఖులు,వినియోగదారులు పాల్గొన్నారు.

## సురభి కళాక్షేత్రమ్ వాయిస్ స్పీచ్ వర్క్‌షాప్

ముషీరాబాద్/రవీంద్ర భారతి మేజర్ న్యూస్ :సురభి కళాక్షేత్రమ్ నిర్వహణలో వాయిస్ స్పీచ్ వర్క్ షాప్ మే 6వ తేదీన హైటెక్ సిటీ లోని అహోబిలం మిల్లెట్ కేవ్ లో 8వ బ్యాచ్ ని ప్రారంభమైందిఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆల్ ఇండియా రేడియో రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ శైలజ సుమన్ మాట్లాడుతూఏ ప్రోఫ్ఫెషన్ లో అయినా కమ్యూనికేషన్ అనేది ప్రముఖపాత్ర వహిస్తుందన్నారు.తన ఇన్నేళ్ళ రేడియో, అనుభవంలో వాయిస్ చేసిన మ్యాజిక్ అనుభవాలను అందరితో పంచుకున్నారు. ఒక వ్యక్తి యొక్క వ్యక్తిత్వనిర్మాణానికి మాట తీరు, భావ వ్యక్తీకరణ అవసరం అని సూచించారు. మే 5 వ తేదీ నుండి ప్రారంభమైన వాయిస్ స్పీచ్ వర్క్ షాప్ సీజన్ –8 శిక్షణా తరగతులు 30 రోజుల పాటు కొనసాగుతాయి. ట్రెయినింగ్ లో భాగంగా స్టోరీ టెల్లింగ్, పబ్లిక్ స్పీకింగ్, స్టేజ్ యాంకరింగ్, రేడియో, టీవీ ప్రజెంటేషన్, పాడ్ కాస్టింగ్, న్యూస్ రీడింగ్, డబ్బింగ్ వంటి వివిధ అంశాల్లో ఆయా రంగాలకు చెందిన నివుణులు శిక్షణనిస్తారు. వాయిస్ వార్మప్ ఎక్సర్ సైజెస్ మొదలుకొని బ్రీతింగ్ టెక్నిక్స్, వోకల్ ఎక్సర్ సైజెస్, మాడ్యులేషన్, ప్రొనౌన్సియేషన్, డిక్షన్ వంటి అంశాల్లో చక్కటి తర్ఫీదునిస్తారు.మరిన్ని వివరాలకు 9490423885 ని సంప్రదించవచ్చు

## వాయిస్ స్పీచ్ కార్యక్రమం



:ముషీరాబాద్/రవీంద్ర భారతి మేజర్ న్యూస్



నల్లకుంట, మేజర్ న్యూస్: లకిడికపూల్ లోని సెంట్రల్ కోర్ట్ హోటల్ ప్రాంగణంలో మంగళవారం జరిగిన బీసీ జర్నలిస్టుల సమావేశంలో పాల్గొన్న అంబరపేట సీనియర్ జర్నలిస్టులు కట్టెల నర్సింగ్ రావు, సతీష్ ముదిరాజ్ పలువురు జర్నలిస్టులు



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వెంగళరావునగర్ డివిజన్‌లో ఆ పార్టీ నేత వి.నవీన్ యాదవ్‌తో కలిసి ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ సీనియర్ నాయకులు దేవిరెడ్డి నాగార్జునరెడ్డి.
**వెంగళరావునగర్, మేజర్‌న్యూస్**

# ప్రధాని మోడీ దేశంలోనే అత్యంత ప్రమాదకరమైన వ్యక్తి




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ప్రధాని నరేంద్రమోదీ దేశంలోనే అత్యంత ప్రమాదకరమైన వ్యక్తి అని, అధికారం కోసం, కుర్చీ కోసం ఏమైనా చేస్తారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు ఆన్నారు.. రాజ్యాంగంపైన ప్రమాణం చేసి మత విద్వేషాలను రెచ్చగొడుతున్న వారిని ముందు జైలులో పెట్టాలని డిమాండ్ చేశారు. బిజెపి ఖైదీలో ఉన్న రాముడు, తనను ఎవరు విముక్తి చేస్తారా అని ఎదరుచూస్తున్నారన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గౌరవ ప్రధమైన స్థానాలు ఉంటేనే పొత్తు ఉంటుందని, లేదంటే పోటీ ఉంటుందని స్పష్టం చేశారు. బిజెపి, బిఆర్ఎస్ లను ఓడించడమే కర్తవ్యంగా పనిచేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ (టియుడబ్లుజె) ఆధ్వర్యంలో, బషీర్ బాగ్ దేశోద్ధారక భవన్, సురవరం ప్రతాపరెడ్డి హాల్లో కూనంనేని సాంబశివరావుతో సోమవారం మీట్ ది ప్రెస్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టియుడబ్లుజె ప్రధాన కార్యదర్శి కె.విరాహత్ అలీ అధ్యక్షత వహించగా, సీనియర్ జర్నలిస్టు మల్లయ్య మోడరేటర్ గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ... రాముడిని ప్రధాని మోదీ ఖైదీ చేశారని, మతం పేరుతో దేశాన్ని విచ్ఛినం చేస్తున్నారని, రాజ్యాంగాన్ని మార్చబోనని చెబుతున్న బిజెపి, ముస్లిం రిజర్వేషన్లను ఎలా రద్దు చేస్తుందని ప్రశ్నించారు. నీతిమంతులుగా చెప్పుకునే బిజెపికి ఎన్నికల్లో పెద్ద మొత్తంలో ఖర్చుపెడుతున్న డబ్బులు ఎక్కడి నుండి వస్తున్నాయని ప్రశ్నించారు. లోక్ ఎన్నికల్లో ఇండియా కూటమి గెలుస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధిక స్థానాల్లో గెలుస్తుందని, బిఆర్ఎస్ ఒక్క సీటు కూడా రాదని తెలిపారు. అత్యంత ప్రమాదకరమైన, అవినీతి బిజెపిని ఓడించాలని పిలువునిచ్చారు.సామాన్యునికి ఎన్నికలే విశ్వాసం, నమ్మకాన్ని కలిగిస్తుందని, దేశ భవిష్యత్ నిర్ణయిస్తుందని పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీలు మినహా బిఆర్ఎస్ బిజెపి, కాంగ్రెస్ ఇతర పార్టీలు సమూల మార్పులు చేయబోవని, ఉన్నంతలో కొంత మంచి చేయడమే చేస్తారన్నారు. విభజన రాజకీయ పార్టీలతో తాము కలువబోమని, ప్రస్తుతం ఉన్న పార్టీలలో కొంత వరకు ఏది మంచిదో చూసుకుని, ఎన్నికల అవగాహన ఉంటుందని వివరించారు. ప్రస్తుతం అత్యంత ప్రమాదకరనమైన ఫాసిస్టు బిజెపి అని, బిజెపిని ఫాసిస్టు పార్టీగా పిలిచే రోజులు వచ్చాయన్నారు.

**ఆస్తులను, మంగళసూత్రాలను స్వాధీనం చేసుకోవడం కుదురుతుందా ! అని ...**
ప్రశ్నించారు. దేశంలో 80 శాతం మంది సంపద కేవలం 20 శాతం మంది చేతిలో ఉన్నదన్నారు. కాంగ్రెస్ మించి బిజెపి అవినీతికి పాల్పడిందన్నారు. భారతదేశం ఆకలి సూచిలో 111వ స్థానంలో ఎందుకున్నదన్నారు. అనేక యుద్దాలను అపానని చెబుతున్న మోడీ, భారతదేశంలో జరుగుతున్న యుద్ధాలను ఎందుకు నిలిపివేయలేదని ప్రశ్నించారు. మోదీ గ్యారంటీ అని చెబుతున్నారని, ఇది వరకు ఇచ్చిన గ్యారంటీలు ఏమ్యాయయని ప్రశ్నించారు. నిరంకుశమైన బిజెపిని ఓడించేందుకు సమీపంలో బలమైన కాంగ్రెస్ ఎన్నికల్లో మద్దతు ఇచ్చామన్నారు. ప్రజలలో రాహుల్ తిరుగుతున్నారని, మోదీ గంటకో కోటును ధరిస్తున్నారని, వీరిద్దరిలో యువరాజు ఎవరని, ఎవరు ప్రజలతో ఉన్నారని అడిగారు.మోదీ భయంతో మాట్లాడుతున్నారు.లోక్ ఎన్నికల్లో పోటాపోటీ ఉంటుందని, ఆ భయంతోనే ప్రధాని మోదీ రెచ్చిపోయి మాట్లాడుతున్నారని అన్నారు.కేవలం ముస్లిం అంశాన్ని ప్రస్తావిస్తున్నారని, దేశానికి ఏం చేస్తామనడం మాత్రం చెప్పడం లేదని విమర్శించారు. కెసిఆర్ ప్రజాస్వామ్యాన్ని, ఉద్యమకారుల గొంతు నొక్కారని, ఢిల్లీలో మోదీ కూడా అలాగే వ్యవహారిస్తున్నారని విమర్శించారు. కమ్యూనిస్టుల జోలికి వస్తే వారి పతనం రాస్తామన్నారు. యడ్యూరప్ప, సుజనా చౌదరి ఇలా పలువురు బిజెపిలో చేరగానే నీతిమంతులు అవుతారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కంటే తాము పవిత్రులమని చెప్పుకునే హక్కు బిజెపికి లేదన్నారు. మోదీతో ఎంత స్నేహం ఉన్నప్పటికీ అంతిమంగా మోదీకి సేవ చేయాల్సిందేనని, లేదంటే తోక కత్తిరిస్తారని విమర్శించారు. చంద్రబాబు కూడా మోదీకి లొంగిపోయారని, మోదీని ఎదిరించిన వారంతా జైలులో ఉన్నారన్నారు. బిల్కిస్ బానో కేసులో శిక్షపడిన వారిని బయటికి తీసుకొచ్చారని అన్నారు. మణిపూర్ మహిళపై అత్యాచారం చేశారని, ఇలా భారతదేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. లోక్ ఎన్నికల్లో ఖమ్మం,మహబూబ్ నల్లగొండ, భువనగిరి, కరీంనగర్, పెద్దపల్లి, వరంగల్ నియోజకవర్గాల్లో కమ్యూనిస్టు పార్టీ మద్దతు లేకుండా కాంగ్రెస్ గెలిచే పరిస్థితి లేదని కూనంనేని చెప్పారు. కమ్యూనిస్టు పార్టీ ఇప్పటికీ గణనీయమైన శక్తి కలిగి ఉన్నదన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి గెలువకుండా అడ్డుకున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు గ్యారంటీలను ప్రశ్నిస్తున్న బిఆర్ఎస్ కెసిఆర్, వారి హయాంలో డబుల్ బెడ్ , మూడు ఎకరాల భూమి, దళిత బంధు, దళిత సిఎం వంటి వాగ్గానాలు ఏమయ్యాయని నిలదీశారు. ప్రతిపక్ష పార్టీగా ప్రభుత్వం పడిపోతుందని మాట్లాడడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు బిఆర్ఎస్ కు బలం లేదని, ఆ సెంటిమెంట్ కూడా లేదన్నారు. స్థానిక సంస్థలలో బలమైన స్థానాలను ఎంపిక చేసుకుంటామన్నారు. కమ్యూనిస్టు పార్టీ వందేళ్లు అయినప్పటికీ అన్ని గ్రామాల్లో తమకు శాఖలు ఉన్నాయని, సింగరేణి ఎన్నికల్లో తామే గెలిచామని, తాము బలంగా ఉన్నామన్నారు. కమ్యూనిస్టు పార్టీలో ఉండడమే గొప్ప సాయాజిక న్యాయం అని, కమ్యూనిస్టులు అంటేనే ధర్మం, నీతి, సామాజిక న్యాయం అని అన్నారు. కమ్యూనిస్టులు విడివిడిగా ఉన్నంత కాలం వినిపించాల్సిన స్థాయిలో గొంతును విపించలేమన్నారు. హిందూవు, హిందూత్వ వేరు అని వివరించారు. ప్రజలలో అవగాహన కల్పించేందుకు సాంస్కృాఎతిక కార్యక్రమాల నిర్వహిస్తామని, సిద్ధాంతాన్ని, భావజాలాన్ని ముందుకు తీసుకెళ్తామని అన్నారు. కమ్యూస్టులు బలంగా ఉన్న ఖమ్మంలో మత ఘర్షణలు ఉండబోవన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటుతో పాటు అభిమానాలు

- కె.పి.హెచ్.బి కాలనీలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు మంగళహారతులతో స్వాగతం పలికిన మహిళలు
- కాంగ్రెస్ పార్టీకి అడుగడుగునా నీరాజనాలు: గంధం రాజు

కె.పి.హెచ్.బి. కాలనీ మేజర్ న్యూస్: కె పి హెచ్ బి కాలనీ వసంత్ నగర్ లో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు మంగళ హారతులతో స్వాగతం పలికిన మహిళలు వసంత్ నగర్, ఎస్ ఎస్ కాలనీ ప్రాంతంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. భారతదేశంలోని అతిపెద్ద పార్లమెంటరీ నియోజకవర్గంగా ఉన్న మల్కాజిగిరి పార్లమెంటరీ నియోజకవర్గాన్ని ఒక మహిళకు ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని, తప్పకుండా మహిళలు అందరం పట్నం సునీత మహేందర్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తామని హామీ ఇవ్వడం జరిగింది★. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను ప్రజలకు వివరించి ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ సెక్రెటరీ గాలి బాలాజీ, బచ్చు మల్లేశ్వరరావు, గంధం రాజు, కొప్పిశెట్టి దినేష్ కుమార్, పిఆర్ నాయుడు, రాజేష్, సుబ్బు, వనజ, వీణ, వరలక్ష్మి, శిరీష, శోభ, సరోజ★ తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ దేవాలయంలో పట్నం సునీత ప్రత్యేక పూజలు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః మాల్కాజ్‌గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి పట్నం సునీత మహేందర్‌రెడ్డి మంగళవారం వనస్థలిపురం శ్రీ గణేష్ టెంపుల్ ప్రాంగణంలోని జయదుర్గా అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్, ఎల్బీనగర్ కంటెస్డెడ్ ఎమ్మెల్యే ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, వనస్థలిపురం కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న, వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుట్ల నర్సింహ్మాయాదవ్, విద్యారెడ్డి, లక్ష్మణ్‌గౌడ్ తదితరులు ఉన్నారు.



# డొక్కా సీతమ్మ జీవితం స్ఫూర్తిదాయకం

## టూరిజం కార్పోరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమహోన్నత వ్యక్తుల జీవన విధానాలను నేటి తరానికి అందించ వలసిన బాధ్యత మనందరిపై ఉందని తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పోరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా అన్నారు. మంగళవారం కో ఆపరేటివ్ బ్యాంక్ కాలనీలో ప్రముఖ సంస్థ ఆకృతి ఆధ్వర్యంలో 19వ దశకపు నిరతాన్న దాత డొక్కా సీతమ్మ 116వ వర్ధంతి సంరద్భంగా సీతమ్మ సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఉప్పల శ్రీనివాస్‌గుప్తా డొక్కా సీతమ్మ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టిలో మాణిక్యం డొక్కమ్మ అంటు ఆమె నిత్యాన్నదానానికి వేళలు కూడా ఉండేవి కావన్నారు. ఆకలితోఅర్ధరాత్రి వచ్చినా ఆమె అన్నం పెట్టి పంపే వారని తెలిసి ఆశ్చర్యం కలిగిందన్నారు. తన ఆస్తి పాస్తులను మొత్తం అన్నదానానికి వినియోగించిన అన్నపూర్ణ డొక్కా సీతమ్మ అంటూ ప్రస్తుతించారు. ఆమె నివాస గృహాన్ని ఓ పర్యాటక ప్రాంతంగా చేయడానికి తన వంతు కృషి చేస్తానని ప్రకటించారు. అలాంటి వారి స్ఫూర్తితో తాను కూడా నిరుపేద యువతీ యువకుల పెళ్లిళ్లకు మంగళసూత్రాలు, మెట్టెలు, బట్టలు వితరణ చేస్తున్నట్లు వివరించారు. విశిష్ట అతిధిగా విచ్చేసిన కేంద్ర సమాచార మాజీ కమీషనర్ మాడ భూషి శ్రీధర్ మాట్లాడుతూ ప్రపంచంలోని అన్నిసమస్యలను కారణం ఆకలి అన్నారు. ఆకలి తీర్చడానికి మించిన మేలు మరొకటి లేదన్నారు. గౌరవ అతిధిగా విచ్చేసిన సుప్రసిద్ధ రచయిత్రి ప్రవచన కర్త డా. అనంతలక్ష్మి మాట్లాడుతూ పి. గన్నవరంలోని ఆమె నివాస స్థలం సందర్శించడం గొప్ప అనుభూతి కలిగించిందన్నారు. ఆమె జీవితచరిత్రను పుస్తక రూపంలో తేవడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆకృతి సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మదర్ తెరిస్సా ఛారిటుబల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్, వేద కళ్యాణి, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

# హస్తం గుర్తుకు ఓటేద్దాం - సునీత మహేందర్‌రెడ్డిని గెలిపిద్దాం

## వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుట్ల నర్సింహ్మాయాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమల్కాజ్‌గిరి పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ ఆర్టీ అభ్యర్ధి పట్నం సునీత మహేందర్‌రెడ్డి గెలుపును కోరుతు వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుట్ల నర్సింహ్మాయాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం వనస్థలిపురంలో ఇంటింటికి విస్త్రత ప్రచారం నిర్వహించారు. వనస్థలిపురం రైతు బజార్ నుంచి గణేష్ టెంపుల్ వరకు గడప గడపకి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కుట్ల నర్సింహ్మా యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం ఇచ్చిన హామీలు నెరవేరుస్తు ముందుకు సాగుతుందన్నారు. అభివృద్ధి సంక్షేమం కోసం హస్తం గుర్తుకు ఓటేసి పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు స్వర్ణమాధవి, వనస్థలిపురం ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీను, పార్టీ డివిజన్ జనరల్ సెక్రటరీ నరేష్, నాయకులు వేములయ్య, సుభాషిణి, రత్నకుమారి, నర్సింహ్మా, సంతోష్, మధుసూదన్‌రెడ్డి, బాలక్రిష్ణ, దుర్గేష్, షాహీద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినే గెలిపించండి

## దానంకు మద్ధతుగా నాగార్జునరెడ్డి ఇంటింటి ప్రచారం



వెంగళరావునగర్, మేజర్ న్యూస్: త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ సీనియర్ నేత దేవిరెడ్డి నాగార్జునరెడ్డి ఓటర్లను కోరారు. ఎన్నికల ప్రచారం లో భాగంగా మంగళవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని వెంగళరావునగర్ డివిజన్‌లో ఆయన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవిరెడ్డి నాగార్జునరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ గాలి బలంగా వీస్తోందని, ప్రజలు కాంగ్రెస్ పార్టీవైపే మొగ్గు చూపుతున్నారని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో నాగార్జునరెడ్డితోపాటు పార్టీ నేతలు చిలకల వెంకటేశ్వరరావు, చిన్న రమేష్, మనోజ్ యాదవ్, నవాజ్ భాయ్, ఆవుల శ్రీనివాస్ గౌడ్, రవికుమార్, సోమ తదితరులు పాల్గొన్నారు.